జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ సోమవారం 23 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 32 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### టీటీడీలో నాణ్యత గుర్తించేందుకు

# ఈ టంగ్-- ఈ నోస్ యంత్రాలు!

తిరుమలలో రూ. 25 కోట్లతో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్

ఫ్రాన్స్ నుంచి యంత్రాల దిగుమతి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి**

తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబేటరీ సేవలు త్వరలో అందుబాటులోనికి తీసుకురాబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. భక్తులకు సురక్షితమైన, మంచి నాణ్యత కలిగిన ప్రసాదాలు, ఆహారం అందించేందుకు వీలుగా ఈ ల్యాబ్ను అత్యాధునిక పరికరాలు/యంత్రాలతో సిద్ధం చేస్తున్నారు. రూ.25 కోట్లతో ఏర్పాటవుతున్న ఈ ల్యాబ్లో స్వామి వారి ప్రసాదాల తయారీకి ఉపయోగించే - మిగతా3లో



### కాంగ్రెస్ 'నగ్న' రాజకీయాలు చేయాల్సిన పనేంటి?

- దేశంలోనే వేగవంతమైన మెట్రో... మీరట్లో ప్రారంభించిన ప్రధాని మోదీ
- గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనున్న మెట్రో
- నమో భారత్ రైలు సేవలను కూడా ప్రారంభించిన ప్రధాని మోదీ
- పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన ఢిల్లీ-మీరట్ ఆర్ఆర్టీఎస్ కారిడార్
- ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది
- ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది

# డాక్ సేవకులకు 150 ఏళ్ల చరిత్ర!

- డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- సమ్మేళన్ కు హాజరైన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా
- సింధియా అనే గ్రామం గాజువాకలో ఉంది
- త్వరలోనే ఆ గ్రామాన్ని జ్యోతిరాధిత్య సందర్శించాలని కోరుకుంటున్నాను.
- ఎంత టెక్నాలజీ వచ్చినా మానవత్వంతో పని చేసేది డాక్ సేవకులే
- డాక్ సేవకులు లేకపోతే గ్రామీణ ప్రాంతంలో లాజిస్టిక్ వ్యవస్థ ఉండదు.



**గుంటూరు**

డాక్ సేవకులకు 150 ఏళ్ల చరిత్ర ఉందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గుంటూరులో ఆదివారం నిర్వహించిన డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుమాట్లాడుతూ. గ్రామీణ డాక్ సేవకులను చూస్తుంటే నాకు పాతరోజులు గుర్తొస్తున్నాయి. మేం చదువుకున్న రోజుల్లో పోస్ట్ మేన్ పైనే ఆధార పడేవాళ్లం. ఎప్పుడు లెటర్ వస్తుందా..? అని ఎదురు చూసేవాళ్లం. మనీ ఆర్డర్ కోసం కూడా పోస్ట్ మేన్ కోసం ఎదురు చూసేవాళ్లం. ఏదన్నా కంప్లెయింట్ పెట్టాలన్నా పోస్టాఫీసుకు వెళ్తేవాళ్లం. అప్పట్లో టెలీ కమ్యునికేషన్ ఉండేది కాదు. ఏ వార్త రావాలన్నా పోస్టాఫీసే ఆధారం. డాక్ సేవకులు అందించే సేవలు దేశ స్థాయిలో నిలుస్తాయి. రాజమాతా వసుంధర రాజే సింధియాతో కలిసి పని చేశాను... ఎన్టీఆర్ అంటే వసుంధర రాజే ఎంతో - మిగతా3లో

### ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ

# హైస్పీడ్ ఇంటర్నెట్

- గ్రామీణ కనెక్టివిటీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం
- 5 లక్షల ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్
- గత ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని చంద్రబాబు విమర్శ
- టెక్నాలజీ ప్రయోగాలకు ఏపీని టెస్ట్ బెడ్గా మారుస్తామన్న ముఖ్యమంత్రి




**అమరావతి**

రానున్న ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తీసుకెళ్లాలంటే డిజిటల్ కనెక్టివిటీ అత్యంత కీలకమని ఆయన అన్నారు. భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీని బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదివారం సీఎం క్యాంపు కార్యాలయంలో కీలక సహకార ఒప్పందం (వీశీజ) కుదిరింది. సీఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. డిజిటల్ భారత్ నిధి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య కుదిరిన ఈ ఒప్పందంపై డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సంతకాలు చేశారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు ఫైబర్ కనెక్షన్లు అందించే లక్ష్యంతో - మిగతా3లో

### పదవీ విరమణ వరకూ

# వేటు!



ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు...

ఐపీఎస్ సునీల్ కుమార్పై కొనసాగనున్న సస్పెన్షన్

ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రధాన ఆరోపణలు

సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వాదన



### డిజిటల్ మోసాల బారిన పడొద్దు

- బ్యాంకు ఖాతాల పాస్వర్డ్స్ తరుచుగా మార్చండి
- కేవైసీ అప్డేట్, రీ కేవైసీ చేసేందుకు చిరాకు పడొద్దు
- బ్యాంకు ఖాతాల భద్రత కోసమే ఈ ప్రక్రియ
- 131వ మన్ కీ బాత్లో ప్రధాని మోదీ



### ట్రంప్ మాస్టర్ ప్లాన్: ఖమేనీ, ఆయన కుమారుడిని అంతం చేసేలా వ్యూహం!

- ఇరాన్ సుప్రీం లీడర్ను లక్ష్యంగా చేసుకున్న అమెరికా
- మధ్యప్రాచ్యంలో భారీగా అమెరికా సైనికుల మోహరింపు
- చర్చలకు సిద్ధం.. యుద్ధానికీ సై అంటున్న ఇరాన్
- పరిమిత దాడుల ఆలోచనలో ఉన్నానన్న డొనాల్డ్ ట్రంప్
- పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయొచ్చని నిపుణుల హెచ్చరిక

### 'భారత ప్రతిభను ఇతర దేశాలకు ధారపోస్తున్నాం'



### తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు

### విజయ్ ఎక్కడ్నించి పోటీ చేయాలో చెబుతున్న కార్యకర్తలు

- 2026 ఎన్నికల్లో పెరంబూరు నుంచి పోటీ చేయాలంటూ విజయ్కు విజ్ఞప్తి
- చెన్నైలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించిన టీవీకే కార్యకర్తలు
- డీఎంకేకు చెన్నై కోట కాదంటూ సవాల్ విసిరిన పార్టీ నేతలు
- ఉత్తర చెన్నైపై దృష్టి సారించిన తమిళగ వెట్రి కళగం



### తమిళనాడులో భారీ ఉగ్ర కుట్ర భగ్నం

- ఎనిమిది మంది అరెస్ట్
- ఐఎస్ఐ, బంగ్లాదేశ్ లింకులు
- దేశంలో ఉగ్రదాడికి ప్లాన్ను భగ్నం చేసిన పోలీసులు
- ఎనిమిది మంది అరెస్ట్



# డాక్ సేవకులకు 150 ఏళ్ల చరిత్ర!

-మొదటిపేజీ తరువాయి

అభిమానంగా ఉండేవారు. జ్యోతిరాదిత్య సింధియా తండ్రి మాధవరావు సింధియాతోనూ పనిచేశాను. చాలా సింపుల్ గా ఉంటారు.

సింధియా అనే గ్రామం గాజువాకలో ఉంది. త్వరలోనే ఆ గ్రామాన్ని జ్యోతిరాధిత్య సందర్శించాలని కోరుకుంటున్నాను. డాక్ సేవకులకు 150 ఏళ్ల చరిత్ర ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో పరోక్షంగా కీలకంగా పని చేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు లేఖలు అందించేవారు. ఎంత టెక్నాలజీ వచ్చినా మానవత్వంతో పని చేసేది డాక్ సేవకులే. డాక్ సేవకులు లేకపోతే గ్రామీణ ప్రాంతంలో లాజిస్టిక్ వ్యవస్థ ఉండదు. 1.64 లక్షల ఫోస్టాఫీసులు ఉన్నాయి. 3 లక్షల మంది గ్రామీణ డాక్ సేవకులు ఉన్నారు. 9,100 పోస్టాఫీసులు, 17 వేలకు పైగా సేవకులు మన రాష్ట్రంలో ఉన్నారు. సూపర్ 6 సూపర్ హిట్ అయ్యిందంటే దానికి కారణం డాక్ సేవకులే. 33 శాతం డీబీటీలు డాక్ సేవకుల ద్వారానే జరిగినందుకు అభినందిస్తున్నా. బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, డీబీటీ, ఈ కామర్స్ సేవలు మీ ద్వారా అందుతున్నాయి. డాక్ సేవకుల డ్రస్ కోడ్ ను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా డిజైన్ చేశారు... సమాజం కోసం పని చేస్తున్న డాక్ సేవకుల గౌరవం పెంపోందించేలా కేంద్ర మంత్రి వ్యవహరిస్తున్నారు. 2047 నాటికి దేశం నెంబర్--1 స్థానంలో ఉండేలా నరేంద్రమోదీ పని చేస్తున్నారు. 2047



మొదటి స్థానానికి వెళ్తామని బలంగా విశ్వసిస్తున్నాను. భారత దేశం నెంబర్--1 స్థానంలో ఉండాలంటే డాక్ సేవకులూ అవసరం. మెషిన్లు, ఏఐ ద్వారా ఏ పనైనా జరుగుతుంది. కానీ మనిషి ఇచ్చే హ్యూమన్ టచ్ డాక్ సేవకులు మాత్రమే ఇవ్వగలరు. ఎక్కడికైనా ఒక పార్శిల్ వెళ్లాలంటే అది డాక్ సేవకుల ద్వారానే సాధ్యం. డాక్ సేవకులకు ఒక ఎలక్ట్రిక్ సైకిల్ ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరుతున్నా. దీని ద్వారా పొల్యూషన్ ఉండదు. ఒక వ్యాయామం కూడా అవుతుంది. బాగా చదువుకున్నవాళ్లు గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు పోస్టల్ జాబ్ చేస్తున్నారు. ఉత్తమ సేవలందిస్తున్న డాక్ సేవకులను అభినందిస్తున్నా. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ స్పీడ్ తో వెళ్తోంది. రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికాం. సర్టిఫికేట్లు వాట్సాప్ లో మనమిత్ర ద్వారా ఇస్తున్నాం. నేరుగా చేరవేయాలంటే దానికి డాక్ సేవకులే మార్గం. అతి శక్తివంతమైన ఆర్గనైజేషన్ వ్యవస్థ పోస్టల్ విభాగానిది. మీకు మంచి గైడెన్స్ ఇస్తే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా ఉంటారు. గత ప్రభుత్వంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు. 2027 పుష్కరాల కంటే జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేసే పరిస్థితికి వస్తే కేంద్ర సహకారంతో సమస్య పరిష్కరించాం. ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాట పడుతోంది. జనవరిలో రూ.54 కోట్ల లాభాలు కూడా గడించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మంచి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు 80 దేశాలు వచ్చాయి. వ్యవసాయం, ఆరోగ్యం, పాడి పరిశ్రమ రంగంలో తీసుకొచ్చిన వాటిని ఆయా దేశాలు నేర్చుకునే పరిస్థితి వచ్చింది. మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో దేశ పరువు పోగొట్టేలా యూత్ కాంగ్రెస్ నేతలు అర్థనగ్న ప్రదర్శనలు చేశారు. ఏఐ, టెక్నాలజీ కాంగ్రెస్ వారికి తెలీదు. ఇమేజ్ దెబ్బతీసే ప్రయత్నం చేయడం మంచిది కాదు. చెడు ప్రవర్తనలను మీరు ఖండించాలి.

# లోకేష్ ను హీరో చేస్తున్న జగన్

**విజయవాడ :** వైసీపీ అధినేత మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి తెలిసి అన్నారో లేక అనుకోకుండా అనేసారో తెలీదు కానీ తనకు లోకేష్ తోనే పోటీ అని తేల్చశారు. తాజాగా పెట్టిన ప్రెస్ మీట్‌లో ఆయన చంద్రబాబు, పవన్‌తో పాటు నారా లోకేష్‌పై విమర్శలు గుప్పించారు. ప్రధానంగా అయన టార్గెట్ లోకేష్ వైపే నడిచింది. శ్రీలంకలో ఇండియా ఆడుతున్న ు20 వరల్డ్ కప్ మ్యాచ్ చూడడానికి ప్రత్యేకంగా లోకేష్ వెళ్ళాలా? ఇంట్లో కూర్చుని చూడకూడదా అంటూ ఆయన సెటైరికల్‌గా మాట్లాడారు. ఇప్పటికే లోకేష్‌పై వచ్చిన విమర్శలకు ఆయన స్వయంగా సోషల్ మీడియా ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. సొంత డబ్బుతో మ్యాచ్ చూడడానికి వెళ్లినట్టుగానే చెప్పుకొచ్చారు లోకేష్. దానిపై మాజీ ముఖ్యమంత్రి హోదాలో జూ జగన్ ఇప్పుడు మాట్లాడడం ద్వారా సామాన్య జనాలకు ఒక మెసేజ్ ఇచ్చేసారు జగన్ అంటున్నారు ఎనలిస్ట్ లు. ఎందుకంటే సహజంగా జగన్ మాట్లాడే విధానం ఇలా ఉండదు అనేది వారి విశ్లేషణ.రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు మాత్రమే తన ప్రత్యర్థి అనీ వేరే ఎవరూ తనకు సమానులు కాదు అన్నట్టుగా జగన్ వ్యవహార శైలి ఉండేది. పాదయాత్ర చేసినప్పుడు గానీ సీయం అయ్యాక గానీ చంద్రబాబు టార్గెట్ గానే జగన్ మాటలు ఉండేవి. లోకేష్ ప్రస్తావన వచ్చినప్పుడు కూడా ముక్తసరిగా మాట్లాడి ఆ టాపిక్ ని పెద్దగా హైలైట్ చేసేవారు కాదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విషయంలోనూ ఆయన వ్యవహారశైలి అలానే ఉండేది. అధికారంలో ఉన్న ఐదేళ్ళలో ఒక్కసారి కూడా పవన్ ను పేరు పెట్టి పిలవ లేదు జగన్. కేవలం 'దత్త పుత్రుడు ' అని మాత్రమే ప్రస్తావించేవారు. కానీ తాజా ప్రెస్ మీట్ లో పవన్ కళ్యాణ్, లోకేష్ ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. పోనీ పవన్ ఇప్పుడు ఉప ముఖ్య మంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి తనతో సమానుడు అని భావించినా లోకేష్ ను టార్గెట్ చేయడం తో భవిష్యత్ లో తనకూ లోకేష్ కూ మధ్య మాత్రమే





అసలు సిసలు పోటీ అని ఫిక్స్ అయిపోయారా అనే అభిప్రాయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అవునన్నా కాదన్నా ప్రస్తుతం ఏపీ ప్రభుత్వంలోనూ టీడీపీలోనూ నారా లోకేష్ అండ్ టీమ్ దే హవా అన్నది సుస్పష్టం. మొత్తం వ్యవహారాలు అన్నీ ఆయన టీమ్ చక్క బెడుతోంది. మోదీ, అమిత్ షా వంటి బీజేపీ అగ్ర నేతలు కూడా లోకేష్ తో వ్యవహరిస్తున్న తీరు భవిష్యత్ టీడీపీ అధినేతగా లోకేష్ ని గుర్తిస్తున్నట్టుగానే ఉంది. టీడీపీ సోషల్ మీడియా యూనిట్స్ కూడా దాన్నే ప్రొజెక్ట్ చేస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా జూ జగన్ కూడా లోకేష్ నే తన పొలిటికల్ ప్రత్యర్థిగా డిసైడ్ అయిపోయిన దృశ్యం తెరపైకి వచ్చేసింది. ఇదివరకూ చంద్రబాబు ను టార్గెట్ చేసి జగన్ మాట్లాడుతూ ఉంటే పవన్ పై ఆయన సామాజిక వర్గ నేతలు లోకేష్ పై జగన్ తరువాతి స్థాయి నేతలూ విమర్శలు గుప్పించే వారు. ఇప్పుడు డైరెక్ట్ గా జగనే లోకేష్ ను టార్గెట్ చేయడం చూస్తుంటే పొలిటికల్ గా కింది స్థాయి కేడర్ కు లోకేష్ తన ఫ్యూచర్ పొలిటికల్ ప్రత్యర్థి అనే సంకేతం ఇస్తున్నారా అనే డౌట్స్ రాజకీయ వర్గాల్లో బలపడుతున్నాయి.

# ఏపీలో పెరగనున్న 50 నియోజకవర్గాలు

**తిరుపతి :** కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. నియోజకవర్గాల పునర్విభజనపై సంకేతాలు పంపింది. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పునర్విభజనకు సంబంధించి బిల్లును పార్లమెంటులో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఏపీలో అసెంబ్లీ సీట్లు మరో 50 పెరిగే అవకాశం ఉంది. ఏడు పార్లమెంట్ స్థానాలు సైతం పెరగనున్నట్లు తెలుస్తోంది.. నియోజకవర్గాల పెంపు అనేది రాష్ట్ర విభజన సమయంలోనే ప్రస్తావనకు వచ్చింది. విభజన చట్టంలోనే నియోజకవర్గాల పునర్విభజన ద్వారా రాజకీయ అవకాశాలు పెంచుతామని స్పష్టంగా చెప్పారు. పాలనా వికేంద్రీకరణకు నియోజకవర్గాల పెంపు చేపడతామని చెప్పుకొచ్చారు. కానీ ఇంతవరకు నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు.ప్రస్తుతం రాష్ట్రంలో 175 అసెంబ్లీ? 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు.. 117 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అయితే పునర్విభజనతో అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ సీట్లు పెరిగే అవకాశం ఉంది. చివరిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో అధికార పార్టీకి అనుకూలంగా ఈ ప్రక్రియ జరిగింది అనేది ఒక విశ్లేషణ. 2004లో రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే అప్పట్లో తెలుగుదేశం పార్టీ కూడా బలంగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనతో టిడిపికి బలమైన స్థానాలను? విభజించి బలహీనపరిచారు అన్నది ఒక ఆరోపణ. ఇప్పుడు కూడా టిడిపి కూటమి రాష్ట్రంలో ఉంది. కేంద్రంలో టిడిపి బలమైన భాగస్వామ్య పక్షంగా ఉంది. ఇప్పుడు గాని నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన నియోజకవర్గాలు తారుమారు అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది.మొన్నటి ఎన్నికల్లో జనసేన 21, బిజెపి 10, మిగిలిన స్థానాల్లో టిడిపి పోటీ చేసింది. అయితే 164 సీట్లలో కూటమి గెలిచింది. అయితే పొత్తులో భాగంగా ఓ 50 మంది నేతలు తమ సీట్లను త్యాగం చేశారు. టిడిపిలో ఇటువంటి వారి సంఖ్య అధికంగా ఉంది. మరోవైపు జనసేనతో పాటు బిజెపిలో సైతం చాలామంది ఎమ్మెల్యే సీట్ల ఆశావాహులు ఉన్నారు. ఎన్నికలకు ముందు, తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపి కూటమిలో చాలామంది నేతలు చేరారు. ఇప్పుడు వారందరికీ రాజకీయ అవకాశాలు కల్పించడం అనేది కష్టం. ఇటువంటి సమయంలో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా 50 అసెంబ్లీ స్థానాలు, ఏడు పార్లమెంటు సీట్లు పెరిగితే మాత్రం కూటమికి ప్లస్ గా మారుతుంది. ఇంకోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన నియోజకవర్గాలు.. విభజనతో మరింత బలహీనమవుతాయి. ఇలా ఎటు చూసుకున్నా నియోజకవర్గాల పునర్విభజనతో టిడిపి కూటమికి ఎక్కువగా మేలు జరుగుతుంది.

## చింతకాయలకు ఫిక్స్...



**శ్రీకాకుళం :** టీడీపీలో సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ కు త్వరలోనే కీలక పదవి లభించే అవకాశాలున్నాయి. అయితే తొలుత విజయ్ ను రాజ్యసభ కు ఎంపిక చేయాలని భావించినప్పటికీ ఆ ఆలోచన విరమించుకున్నట్లు తెలిసింది. అయితే ఆయనకు కీలక పదవి రిజర్వ్ అయిందని, త్వరలోనే చింతకాయల విజయ్ సూపర్ పదవి దక్కబోతుందన్న సమాచారం ఉత్తరాంధ్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారుతున్నాయి. తెలుగుదేశం పార్టీ గతంలో మాదిరిగా కాకుండా ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులన్నీ ఎక్కువగా యువతకే ఇస్తున్నారు. మంత్రివర్గంలో కావచ్చు. రాజ్యసభ స్థానాల్లో కావచ్చు.. మరేదైనా సరే యువతకు అవకాశం ఇస్తున్నారు.పార్టీ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని సీనియర్ నేతలను పార్టీ బలోపేతం కోసం వ్యూహాలను, రోడ్ మ్యాప్ లను సిద్ధం చేయడానికే పరిమితం చేయనున్నారు. వారి అవసరాలను, సేవలను పార్టీ వరకే ఉపయోగించుకున్నారు. ఇది ఫిక్స్. ఇక వచ్చే పదవులన్నీ యువతతోనే ఎక్కువగా నిండిపోతాయన్నది కూడా వాస్తవం. నారా లోకేశ్ భావి నేతగా ఎదుగుతున్న తరుణంలో ఆయన తనకంటూ ఒక టీమ్ ను సెట్ చేసుకోవడం ఇప్పటికే ప్రారంభమయింది. ఇంకా కొనసాగుతుందికూడా. అది ఎమ్మెల్సీ పదవి కావచ్చు. రాజ్యసభ పదవి కావచ్చు.. మరేదైనా కావచ్చు. వచ్చే పదవుల్లో ఎక్కువగా యువతకే ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నాయకత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.అందులో భాగంగా అయ్యన్న పాత్రుడు కుమారుడు విజయ్ ను ఎమ్మెల్సీని చేసి కేబినెట్ లోకి తీసుకోవాలని కూడా పార్టీ నాయకత్వం యోచిస్తున్నారని తెలిసింది. దేశ రాజకీయాలకంటే రాష్ట్ర రాజకీయాల్లోనే చింతకాయల విజయ్ ను ఉంచాలని భావిస్తున్నారు. అయ్యన్నపాత్రుడు కోరిక కూడా అదే. పార్టీ సోషల్ మీడియా విభాగంలో యాక్టివ్ గా పనిచేయడమే కాకుండా చింతకాయల విజయ్ నారా లోకేశ్ కు అత్యంత సన్నిహితుడు. సామాజికవర్గం కోటా కూడా ఇందుకు పనిచేస్తుంది. మంత్రి వర్గ విస్తరణలో చింతకాయల విజయ్ ను కేబినెట్ లో తీసుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. విజయ్ పడిన కష్టానికి తగిన గుర్తింపు ఇవ్వడమే కాకుండా 2029 ఎన్నికలకు విజయ్ బీసీ కోటా కింద ఎంపికవుతారన్న టాక్ పార్టీ వర్గాల్లో బలంగా ఉంది.

## టీటీడీలో నాణ్యత గుర్తించేందుకు ఈ టంగ్-- ఈ నోస్ యంత్రాలు!

-మొదటిపేజీ తరువాయి

నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, బాదంపప్పు, శనగలు, చక్కెర, యాలకులు, పసుపు, కారం వంటి ఆరవై రకాల ముడిసరకులు, ప్రసాదాల నాణ్యతను పరీక్షిస్తారని చెప్పారు. తిరుమలలోని ఫుడ్ ల్యాబ్రేటరీ ఏర్పాటు పనులు 90% వరకు పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. ఈ ల్యాబ్ కార్యకలాపాలు వచ్చేనెల నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు. కల్తీని నెయ్యిని దష్టిలో ఉంచుకుని ఈ ల్యాబ్లో ప్రత్యేకంగా ఈ--టంగ్ అండ్ ఈ-- నోస్ (ఎలక్ట్రానిక్ నోరు-- ఎలక్ట్రానిక్ ముక్కు) మిషన్లను రూ.3.5 కోట్ల వ్యయం ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. నెయ్యి నాణ్యతలో అత్యంత సూక్ష్మస్థాయిలో లోపం ఉన్నా... ఈ--టంగ్ అండ్ ఈ--నోస్ యంత్రాలు పసిగడతాయని తెలిపారు. ఇవి అందుబాటులోనికి తెచ్చేందుకు మే వరకు సమయం పట్టే అవకాశం ఉందని సూత్రప్రాయంగా మంత్రి సత్యకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అక్టోబరు, 2024లో ఎఫ్ఎస్ఎస్ఐతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి..! ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి తిరుమలలో ల్యాబ్ ఏర్పాటుపై భాజపా జాతీయ నాయకుడు, రాష్ట్ర మంత్రి వైద్య, ఆరోగ్య శాఖ సత్యకుమార్ తనకున్న పరిచయాలతో కేంద్రంతో ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరిపారు. ఈ మేరకు ఫుడ్సేఫ్ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.23 కోట్లను మంజూరుచేసింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, ఎఫ్ఎస్ఎస్ఏఐ మధ్య ఒప్పందం అక్టోబరు 8, 2024న మంత్రి శ్రీ సత్యకుమార్ సమక్షంలో ఢిల్లీలో జరిగింది. అధికారులు తిరుమలలోని పిండిమిల్లు ఆవరణలో ఉన్న 12,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన పాత రెండు అంతస్తుల భవనాన్ని కేటాయించారు. దీనిని ఫుడ్యబేటరీగా తీర్చిదిద్దే పనులు కిందటేడాది జులైలో ప్రారంభమయ్యాయి. ల్యాబ్లో మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, సెన్సరీ విభాగాల్లో నమూనాల పరీక్షలు జరగనున్నాయి ప్రసాదాలు, ఆహార పదారాలు, నీరు, ముడిసరకుల నాణ్యతను పరీక్షిస్తారు. ప్రసాదాలు, వాటికి వినియోగించే ముడిసరకుల్లో పురుగు మందుల అవశేషాలు, భారలోహాలు, క్రిమీకీటకాలు, యాంటీబయాటిక్స్ వంటి వాటి నమూనాలను ఈ ల్యాబ్లో పరీక్షిస్తారు. ఆహార పదార్థాలు, ప్రసాదాల్లో 200 రకాల పురుగు మందుల అవశేషాలు గుర్తించే సామర్థ్యం కలిగిన యంత్రాలు ఈ ల్యాబ్ ద్వారా అందుబాటులోనికి వస్తున్నాయి. ఈ ల్యాబ్లో తితిదే జలప్రసాదాల నమూనాలను కూడా పరీక్షిస్తారు. వీటి అన్నింటి కోసం మొత్తం 50 రకాల పరికరాలు/ యంత్రాలు ఈ ఫుడ్ ల్యాబ్రేటరీలో ఉంటాయి. ఈ ల్యాబ్ నిర్వహణ కోసం వివిధ హోదాల్లో కలిపి 40 మంది ఉద్యోగులను వైద్య ఆరోగ్య శాఖ, తితిదే సంయుక్తంగా అందుబాటులోనికి తెస్తున్నాయి. ఈ ల్యాబ్ కార్యకలాపాలపై మరో ఒప్పందం వైద్య ఆరోగ్య శాఖ, తితిదే మధ్య త్వరలో జరగనుంది. తిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో ల్యాబ్ల ఏర్పాటుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ వివిధ రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకుంది. అయితే ఏపీలో మాత్రమే తొలిసారిగా ఓ పుణ్యక్షేత్రంలో ల్యాబ్ అత్యాధునిక వసతులతో రాబోతుంది. ఫ్రానో?స్ల తయారయ్యే ఈ యంత్రాన్ని తిరుమలలోని ఫుడ్ ల్యాబ్బరీలోనూ సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉన్న ల్యాబరేటరీలు దేశ వ్యాప్తంగా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. మనిషి ముక్కు ద్వారా వాసన, నోటి ద్వారా రుచి ఎలా చూస్తారో ఈ యంత్రాల ద్వారా ప్రసాదాలు, ఆహార పదార్థాలు, వాటి తయారీకి వినియోగించే ముడిసరకులను పరీక్షించేందుకు వీలుంది. తిరుమలలో కల్తీ నెయ్యి ఘటనను దష్టిలో ఉంచుకుని మంత్రి సత్యకుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ మిషన్ కొనుగోలుకు అవసరమైన రూ.3.5 కోట్లను అదనంగా ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ--టంగ్, ఈ--నోస్ యంత్రాల వినియోగానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు కూడా ఫ్రాన్స్ నుంచి వస్తాయి.

## ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

-మొదటిపేజీ తరువాయి

'అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్-ఏబీఎన్‌పీ'ని అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,432 కోట్లు కేటాయించడానికి అంగీకరించింది. ప్రాజెక్ట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్' (ఆ్రాదీ×ూ) పేరుతో ప్రత్యేక యంత్రాంగాన్ని (ఞాఎ) ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిధులు సమకూర్చి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా ఫేజ్-× కింద ఉన్న 1,692 పంచాయతీల్లో నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయడం, ఫేజ్-××లోని 11,254 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పూర్తి చేయడం, కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్షన్లు ఇవ్వడం వంటి పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ సేవలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**గత ప్రభుత్వం ఫైబర్ నెట్‌ను నాశనం చేసింది: సీఎం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "2014-19 మధ్య కాలంలో విద్యుత్ స్తంభాల ద్వారా ఫైబర్ కేబుల్స్ వేసి 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇచ్చాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం దురుద్దేశంతో ఆ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసింది. దాని ఫలితంగా కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయింది. ఇప్పుడు మళ్లీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో డిజిటల్ కనెక్టివిటీని ప్రతి ఇంటికీ అందిస్తాం" అని ఆయన వివరించారు. తాను తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి టెక్నాలజీకి ప్రాధాన్యత ఇస్తున్నానని, టెలికాం రంగంలో సంస్కరణల కోసం నాటి ప్రధాని వాజ్‌పేయిని కోరిన విషయాన్ని గుర్తుచేశారు.

**టెక్నాలజీతో సుపరిపాలన, ఏపీకి ఉజ్వల భవిష్యత్తు**

"ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నాయకత్వంలో దేశంలో డిజిటల్ విప్లవం అద్భుతంగా సాగుతోంది. గ్లోబల్ నాలెడ్జ్‌ను గ్రామాలకు చేర్చాలంటే బ్యాండ్ విడ్త్ పెరగాలి. దానికి కేంద్రం సహకరిస్తుండటం శుభపరిణామం" అని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీతో పాలనను సులభతరం చేస్తున్నామని, వాట్సాప్ ద్వారా 900కు పైగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులకు భద్రత కల్పిస్తున్నామని, సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తేబోతున్నామని చెప్పారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ఉద్యోగాలు పోతాయనే భయం వద్దు. ఏఐ ద్వారా కొత్త ఉద్యోగాలు సృష్టించేలా యువతలో నైపుణ్యాలు పెంచుతున్నాం. వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ ఎక్స్‌పర్ట్ అనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి కన్సార్షియంతో దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను రాష్ట్రానికి తెస్తున్నాం. రానున్న రెండేళ్లలో అమరావతి నుంచే క్వాంటం కంప్యూటర్లు ఉత్పత్తి చేయాలనేది మా ఆలోచన. టెక్నాలజీ, టెలికాం రంగంలో ఎలాంటి ప్రయోగాలు చేయాలన్నా ఆంధ్రప్రదేశ్ ఒక టెస్ట్ బెడ్‌గా సిద్ధంగా ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ నెట్ ఎండీ గీతాంజలి శర్మ, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వరకూ వేటు!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి, సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ వేటును మరోసారి పొడిగించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ ముగిసే వరకు లేదా ఆయన పదవీ విరమణ చేసే తేదీ వరకు (ఏది ముందైతే అది) సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1993 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సునీల్ కుమార్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ అడిషనల్ డీజీగా, ఆ తర్వాత సీఐడీ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో, అప్పటి నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై క్రిమినల్ కేసు (క్రైమ్ నెం. 187/2024) నమోదైంది. ప్రస్తుతం ఈ కేసు ఏసీబీ కోర్టులో విచారణ దశలో ఉంది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో సునీల్ కుమార్‌ను తిరిగి సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని, దర్యాప్తు పారదర్శకంగా సాగేందుకు సస్పెన్షన్ పొడిగింపు తప్పనిసరి అని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వీటితో పాటు, ప్రభుత్వ అనుమతి లేకుండా 2020 నుంచి 2024 మధ్య పలుమార్లు విదేశాలకు వెళ్లడం, అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై కూడా ఆయన ఏసీబీ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ ట అప్పీల్) రూల్స్, 1969లోని రూల్ 3(3) ప్రకారం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సునీల్ కుమార్ పదవీ విరమణ తేదీ 2026 జూన్ 30 కావడంతో, అప్పటివరకు కేసుల విచారణ పూర్తికాకపోతే ఆయన సర్వీసులో చేరకుండానే రిటైర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

శ్రీ శివాలయం,శ్రీ రామాలయం దేవాలయల డిజైన్ ను ఆవిష్కరించిన టిడిపి యువనాయకులు మౌర్య రెడ్డి





**రాయచోటి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** రాయచోటి రూరల్, మాధవరం గ్రామం, మూలపల్లిలోనీ శ్రీ శివాలయం,శ్రీ రామాలయం దేవాలయశీ నిర్మాణానికి సంబంధించిన(డిజైన్) మ్యాప్ ను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మౌర్య రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. జరుగుతున్న పనులను టిడిపి మండల కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, రాయచోటి రూరల్ మండల అధ్యక్షుడు సుధాకర్, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, అబ్బవరం బూత్ కన్వీనర్ రామకృష్ణ , మాధవరం గ్రామం టిడిపి కార్యనిర్వాహన కార్యదర్శి సునీల్, ఐటిడిపి మధుబాబు , యోగేంద్ర, టిడిపి మాధవరం గ్రామ నాయకులు కసినేని వీరమల్లు నాయుడు ,నరసింహ నాయుడు, రాయచోటి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

# మరుట్ల 2 లో వడ్డే సాయి కుమార్ వివాహ శుభకార్యం కు హాజరైన ప్రణయ్ రెడ్డి



**ప్రజాజ్యోతి న్యూస్ ఫిబ్రవరి 22 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** ఉరవకొండ నియోజకవర్గం కుడేరు మండలం మరుట్ల 2 లో జరిగిన వడ్డే సాయి కిరణ్ వివాహా శుభకార్యాశీకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాయలసీమ జోనల్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వై ప్రణయ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మరుట్ల 2 వైసీపీ నాయకులు శ్రీనివాస్ నాయుడు,భయప రెడ్డి,పరమేశ్వర రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,నీలకంఠా రెడ్డి, బండారు ఎర్రిస్వామి,మిడ్డీ ఎర్రిస్వామి,జూటూరు రాజు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా మానవ హక్కుల చైర్మన్ గా డాలు రత్నమయ్య




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** గుంటూరు నగరంలో ఆదివారం నాడు నిర్వహించిన ఎమ్మార్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ జాతీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ జాతీయ అధ్యక్షులు గుండా రెడ్డి, మల్లికార్జునరెడ్డి లు నంద్యాల జిల్లాకు సంబంధించి కీలక నియామకాన్ని ప్రకటించారు.నంద్యాల జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్‌గా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన డాలు రత్నమయ్యను నియమిస్తూ అధికారిక నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆళ్లగడ్డ కు చెందిన డాలు రత్నమయ్య నాయకత్వంలో నంద్యాల జిల్లాలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని, బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆయన ముందుంటారని ఆకాంక్షించారు. అనంతరం రత్నమయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు గుండా రెడ్డి మల్లికార్జునరెడ్డి కృతజ్ఞతలు నంద్యాల జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరగకుండా చూస్తానని, అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంస్థకు చెందిన పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రతినిధులు, సభ్యులు,కార్యదర్శి అంబటి వీర నారాయణ రెడ్డి , లీగల్ అడ్వైజర్ స్వామినాథం, శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానాన్ని దర్శించుకున్న కాలుబుగ్గ శివసాయిబాబా





ఘన స్వాగతం పలికిన ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ

**గుంతకల్లు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామంలోని శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయాన్ని కాల్వబుగ్గ శివ సాయి బాబా దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకు చెన్నకేశవ స్వామి శివ సాయి బాబా వారికి ప్రత్యేకం గా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శివ సాయి బాబాను ఆలయ ధర్మకర్త తేజ శాలువా తో ఘనంగా సన్మానించారు.ఆలయంలో బాబుకి నామకరణం చేసిన ఆలయ ధర్మకర్త రామ్ చరణ్ తేజ ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి సౌమ్య రామ్ చరణ్ తేజ రాతి దేవస్థానం నందు 22/2/26 ఆదివారం దోసులుడికి వాస్తవ్యులు నామకరణం చేయించుకున్నారు.ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి ఆధ్వర్యంలో నామకరణం చేయించుకున్న దంపతులు సాయి వైశాల్య,ఎల్లప్ప కుమారుడికి జయవర్ధన్ గా ఆలయ ధర్మకర్త రామ్ చరణ్ తేజ నామకరణం చేశారు. లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులు ఉండాలని కుటుం బ సభ్యులు ఆలయ ధర్మకర్త అందరూ జయవర్ధన్ కిఆశీస్సు లు అందించారు. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్యాన్న ప్రసాద వితరణ ఆదివారం కి 1112వరోజు వందలాది మంది భక్తా దులు రుచికర మైన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.దేవస్థానం అన్నదానంలో అందరినీ భాగస్వాములు చేయాలని దైవ సంకల్పంతో పుట్టినరోజు లు,పెళ్లిరోజులు,మీ పిల్లల పుట్టినరోజులు వివిధ కార్యక్రమంలో ఆలయంలో ఒకరోజు స్వామివారి సేవ నిత్య దూప దీప నైవేద్యాలకు 1125రూ అదే రోజు మీ శుభ కార్యక్రమంలో అన్న ప్రసాదం మీ పేరు పైన 1225/రూపాయ లు చెల్లించి భక్తుల చేతుల మీదుగా అన్నప్రసాదం జరుగు ను. అందరూ ఈ దైవ పుణ్యకా ర్యంలో భాగస్వాములు కావాలని కోరుచు స్వామి అమ్మవారి ఆశీస్సులు భక్తాలు అందరి మీద ఉండాలని ఆలయ ధర్మకర్త తల రామ్ చరణ్ తేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ సిబ్బంది ఆలయ అర్చకులు అన్నదాన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో వైసీపీ సభ్యుల తీరు పై ప్రజలు అసహ్యించుకుంటున్నారు

హిందువుల మనోభావాలను వైసిపి పూర్తిగా దెబ్బతీసింది

చట్టసభలు అంటే జగన్మోహన్ రెడ్డికి వైసిపికి గౌరవం లేదు

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**రాయచోటి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** గడిచిన వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి అనుచర దోపిడి గ్యాంగ్ చేసిన గాయాలు రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ మరువలేరని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూవైసిపి నాయకులు అసెంబ్లీ వేదికగా చంద్రబాబు నాయుడు గారిని అవమానించిన తీరు సర్వ సభ్య సమాజం తలదించుకునిందని మరొకపక్క లోకేష్ యువగలం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారని తెలిపారు ఒకపక్క పోలీస్ వ్యవస్థను చూస్తే పూర్తిగా నిర్వీర్యం చేశారని ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లు ఇస్తే కూడా ఇంకా వైసీపీ నాయకులకు బుద్ధి రావడం లేదని తీవ్రంగా దుయ్యబట్టారు ఇప్పటికి కూడా రాజకీయ కుట్రలు చేస్తూనే ఉన్నారని దేవుడంటే వైసీపీ నాయకులకు భక్తి లేదని భయం కూడా లేదని భయము భక్తి లేదు కాబట్టే మానవత్వం లేకుండా ప్రజలకు హింసించారని బూట్లు చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేసి సిగ్గు లేకుండా తమ తప్పును సమర్థించుకుంటున్నారని తెలిపారు మంత్రి పేర్ని నాని ఆయన మాట్లాడుతూ ఉంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉన్నాయని గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల సొమ్మును కోట్లాది రూపాయలు దోచుకొని దాచుకొని జల్సాలు చేసిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అందుకే వారికి క్రికెట్ టీమ్ 11కు కుదుర్తి ఇచ్చారన్న సంగతి పేర్ని నాని మర్చిపోయారని చెప్పారు ఒకపక్క హిందువుల మనోభావాలు పూర్తిగా దెబ్బతీశారని 35 ఏళ్లుగా హెరిటేజ్ పై ఎలాంటి మచ్చ లేదని రాజకీయ కక్షతో బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు చేసిన తప్పులు ఒప్పుకుని దేవుని క్షమాపణ అడిగితే అప్పటికైనా వైసీపీ నాయకులకు దేవుడు క్షమిస్తాడని తెలిపారు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను ఎప్పుడు గౌరవించలేదని దుర్భాష పదజాలాలతో వైసిపి నాయకులు చట్టసభల్లో ప్రవర్తించారని చెప్పారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఐ టి డి పి రాయచోటి నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు నాగ భూషణ్ రెడ్డి కసినేని మహేంద్ర నాయుడు సాంబశివారెడ్డి శేఖర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాసులు నాయుడు కొండారెడ్డి రోఫా తదితరులు పాల్గొన్నారు



# మై టిడిపి యాప్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మౌర్యా రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** తెలుగుదేశం పార్టీ అధికార యాప్ పోస్టర్ ను ఆవిష్కరించి, తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త మై టిడిపి ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మౌర్య రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, మాజీ ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు కసినేని మహేంద్ర నాయుడు, రాయచోటి రూరల్ మండల అధ్యక్షుడు సుధాకర్ , లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు మదనమోహన్, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సుబ్బయ్య నాయుడు, టిడిపి నాయకులు గాజులు ఖాదర్ బాషా, రాయచోటి మండల ఐటీడీపీ అధ్యక్షుడు రామ్మోహన్, బాబు, మోహన్ కృష్ణ, రామాంజనేయులు నాయుడు, ఐటీడీపి మధు బాబు,టీడీపీ మాధవరం కార్యనిర్వాహన కార్యదర్శి సునీల్, రామచంద్ర, యుగేంద్ర, రామకృష్ణ, చిన్న కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెకులబోరు ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో పోలీసుల తనిఖీ






**కూనవరం ప్రజాజ్యోతి పిబ్రవరి 22 :**కూనవరం మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎటపాక సీఐ కన్నప్ప రాజు , కూనవరం.ఎస్ఐ బి రామకృష్ణ స్వయంగా టెకులబోరు గ్రామంలోని ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజీని సందర్శించారు .పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను సమీక్షించిన వారు విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, హాజరు నమోదులు, పరిశీలన విధానాలు, పరీక్షా గదుల్లో శాంతియుత వాతావరణం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా సీఐ కన్నప్ప రాజు మాట్లాడుతూ, “ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంతంగా జరగాలి. ప్రతి విద్యార్థికి నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలి” అని సూచించారు.విద్యార్థులు, సిబ్బంది అన్ని ప్రమాణాలను పాటిస్తూ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షలు సక్రమంగా కొనసాగేందుకు పోలీసు శాఖ, విద్యాశాఖ పరస్పర సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి కార్యక్రమం

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పించే సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద వై పి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీర రాఘవయ్య, శేష శయనా రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం విశ్రాంతి సైనికుడు ఆదినారాయణ రెడ్డి తో కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి యొక్క చిత్రపటానికి పూలమల్ల అర్పించి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అమర్ రహే భారత్ మాతాకీ జై జై జై భారత్ అంటూ నినాదాలతో ఘనమైన నివాళులర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి దేశ ప్రజల స్వాతంత్రం కోసం బ్రిటిష్ సైన్యంతో విప్లవ సాయుధ తిరుగుబాటు పోరాటం చేసి బ్రిటిష్ వారి ఉరికొయ్యలను ముద్దాడి వీరమరణం పొందిన రేనాటి సూ ర్యుడు ఉద్యమాల పురిటి గడ్డ తెలుగు వీరుడు రాయలసీమ ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత స్వతంత్ర పోరాటంలో చిరస్మరణీయుడుగా భారతీయుల గుండెల్లో నిలిచి పోయి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన గొప్ప దేశభక్తుడు 1846వ సంవత్సరంలో కోవెల కుంట్ల బ్రిటిష్ వారి ట్రెజరీపై దాడి చేసి 8 వందల ఐదు రూపాయల 10 ఆనాలను కులగట్టి తహసిల్దారు వీర రాఘవచారి తల నరికి బ్రిటిష్ అధికారి గుండు కొట్టించి బ్రిటీష్ వారిని గడకడలాడించిన గొప్ప పరాక్రమవంతుడు 1847 ఫిబ్రవరి 22 ఉదయం 7 గంటలకు వేలాదిమంది ప్రజల సమక్షంలో బహిరంగంగా కోయిలకుంటలో జుర్రేటి వాగు వద్ద కలెక్టర్ కాక్రెన్ సమక్షంలో ఉరితీసింది బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సాగించిన పోరాటం అసమానం భారత స్వాతంత్ర్య పోరాటంలో 18 57 సిపాయుల తిరుగుబాటు కంటే ముందుగానే 10 సంవ త్సరాలు ముందుగా బ్రిటిష్ సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టి గెరిల్లా పోరాటం చేసి ప్రజలలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన గొప్ప పోరాటయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత స్వాతంత్ర్య పోరాటంలో తొలి తరం నాయకుడు మన ప్రాంతం తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆళ్లగడ్డలో స్థాపించి భావితరాలలో స్ఫూర్తిని నింపడమే వారికి ఘనమైన నివాళి అర్పించారు.




# సంతానం లేని దంపతులకు శుభవార్త చెప్పిన ఆళ్లగడ్డ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్...

కర్నూలు ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ద్వారా ఉచిత వైద్య శిబిరం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ (శివమ్మ హాస్పిటల్) నందు ఆదివారం సంతానం లేని దంపతుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రత్యేకంగా నిర్వహించారు. కర్నూలు లోని ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ సౌజన్యంతో ఆ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తిరుపాల్ రెడ్డి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనీషా, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి ఎం.డి డాక్టర్ నరసింహారెడ్డి పాల్గొని దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు డాక్టర్ కే. తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు లేరని చింత ఇక వలదని తెలిపారు. సరైన శాస్త్రీయ పద్ధతి చికిత్స ద్వారా సంతానాన్ని పొందే అవకాశం తమ ఆసుపత్రి ద్వారా కల్పిస్తామన్నారు. దాదాపుగా 15 సంవత్సరాల నుండి ఆళ్లగడ్డలో మూడు నెలలకు ఒకసారి ఈ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు . తమ వద్ద దగ్గర ట్రీట్మెంట్ చేయించుకున్న వారందరికీ సంతాన భాగ్యం కలిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణ డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి, డాక్టర్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ శివమ్మ, డా.హనీషా రెడ్డి, దాదాపుగా ఆళ్లగడ్డ చుట్టుపక్కల ప్రాంతాల వారు50 మంది పేషెంట్లు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో మెగా ఉచిత వైద్య శిబిరం

**750 మందికి ఆరోగ్య సేవలు**

**ఎన్టీఆర్ సేవా సమితి -- కేర్ హాస్పిటల్**

**వైద్యుల సేవాభావం ప్రశంసనీయం**

**ఐటీడీఏ పీవో,ఓఎస్డి చేతుల మీదుగా శిబిర ప్రారంభం**

**ఏజెన్సీ ప్రాంతంలో మరిన్ని శిబిరాలు నిర్వహించాలని అధికారుల ఆకాంక్ష**





**ఎటపాక, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 750 మంది ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఎన్టీఆర్ సేవా సమితి మరియు కేర్ హాస్పిటల్ మలక్ పేట్ బ్రాంచ్ వైద్యుల ఆధ్వర్యంలో, తపస్య విద్యా సంస్థల అధినేత ముప్పాళ్ల శ్రీధర్ సహకారంతో ఈ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ మరియు రంపచోడవరం ఓఎస్డి పంకజ్ కుమార్ మీనా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హైదరాబాదు నుండి వచ్చి ఏజెన్సీ ప్రాంతంలో మెగా వైద్య శిబిరం నిర్వహించేందుకు కృషి చేసిన ఎన్టీఆర్ సేవా సమితి కన్వీనర్ నలజాల శంకర్రావును అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని ఉచితంగా ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయడం విశేషం. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలు ఏజెన్సీలో మరిన్ని నిర్వహించాలని ఐటీడీఏ పీవో మరియు ఓఎస్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వం రావు, తెలుగు యువత జిల్లా మాజీ కార్యదర్శి నల్లజాల శ్రీకాంత్ చౌదరి, ఎటపాక మాజీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, నెల్లిపాక సర్పంచ్ కొర్సా భద్రమ్మ, యూనిట్ ఇంచార్జ్ ఏలూరు వెంకన్నతో పాటు ఎన్టీఆర్ సేవాసమితి సభ్యులు బాచినేని అనిల్, రాము, ముప్పాల చిన్న వెంకన్న, నరసింహారావు, వెంకటేష్, గుడిమల్ల భద్రరావు, నూకల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థం కార్యక్రంలో పాల్గొన్న కాటసాని జయమ్మ



**కోవెలకుంట్ల( బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి )=22 (యస్.భాస్కర్ రిపోర్టర్ )**
నంద్యాల పట్టణం ఆళ్లగడ్డ హైవే గురుదత్త ఫంక్షన్ హాల్ నందు అవుకు మండలం కొనాపురం గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ నాయకుడు ఉమ్మడి కృష్ణారెడ్డి గారి కుమారుడు నిశ్చితార్థం కార్యక్రమానికి అదివారం హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ గారు ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు పాల్గోన్నారు

# వధూవరులను ఆశీర్వదించిన కాటసాని జయమ్మ



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =22 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె నియోజకవర్గలోని బేతంచర్ల పట్టణం చౌడేశ్వరి ఫంక్షన్ హాల్ నందు రామకృష్ణాపురం గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు కమ్మ కేశవరావు గారి కుమారుడు వివాహానికి అదివారంహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ గారు ఈ కార్యక్రమంలోవారుపాల్గొన్న జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి,రామకృష్ణాపురం గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కురువ నాగేంద్ర,రవి,బాలాజీ,చంద్ర, బాలు, సి.చంద్ర తదితరులుపాల్గోన్నారు

# గోవా పర్యాటక విధానం బాపట్లకు ఆదర్శం

**గోవా సీఎంను కలిసిన కలెక్టర్ బృందం**

**ఏపీ ఈ-పాలన విధానానికి గోవా సీఎం ప్రశంసలు**

**గోవా అధికార బృందం త్వరలో ఏపీ పర్యటన**



**బాపట్ల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా తీర ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన అధ్యయన పర్యటన విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలోని బృందం గోవా రాష్ట్రంలో పర్యటించి అక్కడి పర్యాటక విధానాలను పరిశీలించింది. ఈ సందర్భంగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి తీర ప్రాంత అభివృద్ధి అంశాలపై చర్చించింది.దేశంలో గోవాను ప్రముఖ పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దిన విధానంపై కలెక్టర్ బృందం హర్షం వ్యక్తం చేసింది. పర్యటన సందర్భంగా అక్కడి అధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున గోవా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి సత్కరించి, శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రూపొందించిన కాఫీ టేబుల్ పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అందజేయగా, గోవా పర్యాటక విధాన పుస్తకాన్ని ముఖ్యమంత్రి కలెక్టర్ బృందానికి అందించారు.సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధిలో తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఈ-పాలన విధానం ప్రశంసనీయమని గోవా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సాంకేతిక ఆధారిత డిజిటల్ సేవల ద్వారా అమలవుతున్న పరిపాలనా విధానాలను అభినందించారు. ఏపీలో అమలవుతున్న ఈ-గవర్నెన్స్ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు గోవా అధికార బృందం త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలిపారు.గోవా పర్యటనలో పొందిన అనుభవాలను బాపట్ల తీర ప్రాంత అభివృద్ధిలో అమలు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహసీల్దార్ కె. గోపికృష్ణ, ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ షేక్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రాజెక్టు మేనేజర్లు శివ శరణ్, షేక్ సజిత్ పాల్గొన్నారు.

# బాపట్లలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఎస్పీ ఘన నివాళి



**బాపట్ల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** తొలి తెలుగు స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తన క్యాంప్ కార్యాలయంలో నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 1857 సిపాయిల తిరుగుబాటుకు దశాబ్దం ముందే బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా రాయలసీమ ప్రాంతంలో సాయుధ పోరాటం సాగించిన ధీరుడు నరసింహారెడ్డి అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకులు అమలు చేసిన కఠిన పన్ను విధానాలు, భూసేకరణ మార్పులు, పాలెగాళ్ల వ్యవస్థ రద్దు వంటి చర్యలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన తిరుగుబాటు పతాకాన్ని ఎగురవేశారని తెలిపారు.సుమారు ఐదువేల మంది రైతులతో బలగాన్ని ఏర్పాటు చేసి కోయిల్‌కుంట్ల పరిసర ప్రాంతాల్లో బ్రిటిష్ ఖజానాలపై దాడులు నిర్వహించడం ద్వారా వారి ఆధిపత్యానికి సవాలు విసిరారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని ఎస్పీ పేర్కొన్నారు.నరసింహారెడ్డి త్యాగానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయన స్మారక తపాలా స్టాంపును విడుదల చేయడం, రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు విమానాశ్రయానికి ఆయన పేరు నామకరణం చేయడం గర్వకారణమని అన్నారు. యువత ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ నారాయణ, ఆర్ఐ మౌలుద్దీన్, చుండూరు సీఐ ఆనందరావు తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వదూవరులనుఆశీర్వదించిన వైసీపి నాయకులు





**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి =22 )(యస్.భాస్కర్ రిపోర్టర్ )**
బనగానపల్లె నియోజకవర్గ అవుకు గ్రామానికి చెందిన శ్రీ ముడియాల జయచంద్రారెడ్డి గారి ఆహ్వానం మేరకు ఈ రోజు (22-2-2026) కడప రిమ్స్ రోడ్డులోని ఉత్సవ్ కన్వెన్షన్ నందు జరుగుతున్న ఆయన సోదరుడు శ్రీ ముడి యాల క్రిష్ణారెడ్డి జ.×. గారి కుమార్తె శ్రీమతి దివ్య తేజ-శ్రీ సందీప్ కుమార్ రెడ్డి గార్ల వివా హ నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొ ని కాబోయే వధూ-వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అవుకు గ్రామ ఉప సర్పంచ్ గౌ. శ్రీ చల్లా రఘునాథ్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నాయకులు అవుకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గౌ. శ్రీ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నాయకులు గౌ. శ్రీ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు వైసీపి నాయకులు పాల్గోన్నారు

# సీఎం కప్ సెకండ్ ఎడిషన్‌లో భద్రాద్రి క్రీడాకారిణుల సత్తా

## స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు రజిత పతకాలు సాధించి జిల్లాకి గర్వకారణం



**ఎటపాక, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** సీఎం కప్ సెకండ్ ఎడిషన్‌లో భాగంగా ఎల్బీ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు రజిత పతకాలు సాధించి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో నిలబెట్టారు. ఈ విషయాన్ని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డి తెలిపారు. 57 కేజీల విభాగంలో బట్టు శ్వేత రజిత పతకం సాధించగా, 76 కేజీల విభాగంలో కంబాల అక్షిత రజిత పతకం కైవసం చేసుకున్నారు. క్రీడాకారిణులకు అభినందనలు వెల్లువ: విజయం సాధించిన క్రీడాకారిణులను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. మల్లేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జి.వి. రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజీ, జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభన్ నాయక్, కావేటి రమేష్ తదితరులు అభినందించారు. అలాగే పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు మరియు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వివిధ హోదాలలో ఉన్న సభ్యులందరూ క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో రాణించిన ఈ విజయం భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మడివాల మాచిదేవుని గుడి నిర్మాణానికి విరాళం

## గుడి నిర్మాణానికి రూ.21000 విరాళం అందించిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద గౌడ్ ,యువనాయకులు రాజేంద్ర గౌడ్



**హోళగుంద, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి న్యూస్:** – హోళగుంద మండల కేంద్రంలోని రజకుల కుల దైవం మడివాల మాచిదేవుని గుడి దాదాపుగా 10 సంవత్సరం నిర్మాణంలో ఆగివున్న గుడి నిర్మాణానికి సేవాభావంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, హట్నళగుంద మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ గోవింద గౌడ్, యువ నాయకులు ఈ.రాజేంద్ర గౌడ్ రూ. 21,000 విరాళం అందించారు.గ్రామాభివృద్ధికి, ప్రజల ఐక్యతకై ఎల్లప్పుడు ముందుండే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద గౌడ్,యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కుల మత విభేదాలకు అతీతంగా ఐక్యంగా జీవించాలని, ఆ దేవుని ఆశీర్వచనాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలిపారు.రజకుల ప్రతి భవిష్యత్ కార్యక్రమంలో ముందుంటానని తెలియజేశారు.గుడి నిర్మాణానికి సేవా భావంతో విరాళం అందించిన ఈ. గోవింద్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులకు సరే రజకులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కురుకుంద నాగరాజు.డ్రైవర్ షేకన్న. కరెంటు మల్లి, ఎల్ఐసి లక్ష్మణ్ నాగేంద్ర, పెద్ద ఈరన్న, రజక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా నూతన తెదేపా కార్యాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ఫిబ్రవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగుదేశం పార్టీ కడప జిల్లాఅధ్యక్షుడు చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి ఆహ్వానం మేరకు కడప జిల్లా నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,తెదేపా కడప జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా, జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు,చరణ్ తెదేపా రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్,జిల్లా బిసి సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, టంగుటూరు సొసైటీ చైర్మన్ బాషా,జిల్లా తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు,పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు పట్టణం తిమ్మయ్య కాలనీలో భారీ చోరీ...!

## బాలిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో 35 తులాల బంగారు నగలు , 40 తులాల వెండి ఆభరణాలు అపహరణ..!



**ఫిబ్రవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** శనివారం సాయంత్రం నాలుగు గంటలకు వారి బంధువుల పిల్లల పుట్టి వెంట్రుకలు ఉండడంతో పెనికల పాడు గ్రామానికి వెళ్లిన బాల్రెడ్డి, భార్య పిల్లలు. ఆదివారం ఉదయం 6:30 గంటలకు పక్కింటి వారు బాల్రెడ్డి కి ఫోన్ చేసి వాకిలి తెలిసి ఉందని చెప్పడం, ఈ విషయం పోలీసులకు తెలుపడంతో పోలీసులు రాక! సీసీ ఫుటేజీలు పరిశీలిస్తున్న పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179 వ వర్ధంతి యేడుకలు.






**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి (పిబ్రవరి =22) (యస్.భాస్కర్ రిపోర్టర్ )** ఒకప్పుడు కోవెలకుంట్ల నియోజకవర్గంలో ఉండే ఉయ్యాలవాడ మండలంలోని రూపనగుడి గ్రామానిచెందిన నరసింహారెడ్డి 179వ వర్ధంతిని ఘణంగా నిర్వహించారు ముందుఆయన చిత్ర పటాని పూలమాలలు వేచిఘణంగా నివాళ్ళు అర్పించారు ఆయన చిన్నతనంనుండే పౌవూర్షానికి పెటిందిపెరు ఆయన తమ దేశంకోసం పాటుపడుతుండేవాడు యుక్త వయసు వచ్చిన తరువాత మన దేశం ప్రజలు పడుతున్న ఇబ్బందుల చుడలేక బ్రిటీష్ వారిపై ఎదురించడం మెధలు పెట్టిన మొట్టమొధటి యక్తి మన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆయన 10-07-1847 తేదీన కొన్ని వందలమంది అనుచరులతో ఇక్కడే ఈస్థలంలోనే ఉండే బ్రిటీష్ లైజరీపై ధాడిచేసి లైజరీలోఉన్న 805 రూపాయలు 10 అణాల 4 పైసలను కైవసం ఛేసుకున్నమొదటి యాక్తి మన నరసింహారెడ్డి అని ఘణంగాచెప్పుకోచ్చు 06-10-1846 తేదీన పేరుసోముల కొండల్లో ఉన్న జగన్నాధ గుట్టా దేవాలయ ప్రాణఘంల్లో ఉద్దేవారు మనధేశం స్వాతంత్రం కోసం బ్రిటీష్ వారి నిరంకుశ పాలనను ఎదురించి దైర్యసాహసాలతొ తిరుగుబాటు చేసిన యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మిషనీరిలను ఊచకోత కోసిన టువంట్టి స్వతంత్ర సమరయేధుడు మన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఈయన కడప కర్నూల్ అనంతపురం బళ్ళారి జిల్లాలలోని సుమారు 66 గ్రామాలకు అధిపతిగా ఉంట్టు ఆయన నల్లమల అడవుల్లో నివచిస్తూ ఉండేవారు 06-10 -1846 తేదీన పేరుసోముల కొండల్లో ఉన్న జగన్నాధ గుట్టా దేవాలయాల ప్రాణంఘగణములో ఆయననూ చుట్టుముట్టి సాయుధ దాడి చేసి బ్రిటిష్ వారు బందించారు 1847 పిబ్రవరి 22 వ తేదీన సోమవారం ఉదయం 7 గంటలకు జుర్రేటి నది ఒడ్డున కుప్పలబావి దగ్గర ఉరితీశారు తలతెగి పడిన భరతమాత భూమికోసం పోరాడి వందేమాతరం అంట్టు భూమాతఒడిలో ఒరిగిన మన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విప్లవ కారులను ప్రజలను భయబ్రాంతులను చేయుటకు నరసింహారెడ్డి శిరస్సు 1877 వరకు కోవెలకుంట్ల ఊరివాకిట వ్రేలాడ తీశారు ఇలాంటి ఎంధరో మహనుబావుల త్యాగాలవలన మనకు స్వాతంత్ర్యం వచ్చినది పరాయి పాలన పోయింది కాని ఇప్పదు అంతూలేని అవినీతి రాజ్యమేలుతోంది అని వంక్తలు పలుకుతున్న మాటలు బీకర గభీరమైనటువంట్టి నాయకున్ని స్మరించు కుటునందు చాలసంతోసంగా ఉందన్నారు

# బాపట్ల పార్లమెంట్, నియోజకవర్గ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## పార్లమెంట్ కమిటీ నూతన బాధ్యుల ప్రామాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహణ



**బాపట్ల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల పార్లమెంట్ మరియు నియోజకవర్గ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన నిర్వహించగా, అనంతరం పార్లమెంట్ నూతన కమిటీ సభ్యుల ప్రామాణ స్వీకార మహోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, బాపట్ల పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి సుస్థిర కార్యాలయం అవసరమని, కొత్త భవనం నిర్మాణం కార్యకర్తలకు శక్తి కేంద్రంగా మారుతుందని తెలిపారు. ప్రజలతో మరింత సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకతకు ఈ కార్యాలయం వేదిక అవుతుందని పేర్కొన్నారు. పార్టీ విధానాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాపట్ల పార్లమెంట్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, కార్యకర్తల ఐక్యతే పార్టీ బలమని, నూతన కార్యాలయం కార్యకర్తలందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మించబడుతుందని తెలిపారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,ఎమ్మెల్సీ, 3వ జోన్ ఇన్‌చార్జ్ వేపాటి చిరంజీవిరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, , చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి మండపం నందు జీ.వీ.ర్ ఉచిత బలిజ వదు, వరుల పరిచయ వేదిక

## నవ్యాంధ్ర బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం






**లక్కిరెడ్డిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22:** లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నందుఆదివారం 11 గంటల నుండి 4గంటలవరకు నవ్యాంధ్ర బలిజ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జివిఆర్ ఉచిత బలిజ వదు,వరుల పరిచయ కార్యక్రమంన్ని నిర్వహించారు. జీవి రమణ రిటైర్డ్ ఏ ఈ సంస్థ వ్యవస్థాపకులు కులానికి సేవ చేయాలనే ఉద్దేశంతో జి.వి.ఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదికను ఆరు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఇప్పటివరకు 46 ప్రదేశాలలో ఉచిత వివాహ పరిచయ వేదికలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు జివి రమణ మాట్లాడుతూ బాగా చదువుకున్నటువంటి వ్యక్తులకు, ఉద్యోగాలు చేస్తున్నటువంటి వారికి ఎలాగూ త్వరగా పెళ్లి అవుతుంటాయని తక్కువగా చదువుకుని ఉద్యోగాలు చేయకుండా కుల వృత్తుల్లో ఉన్నటువంటి వాళ్ళకు వాహనాల డ్రైవర్లకు కిరాణా షాప్ వారికి , ఇతర వృత్తులు చేసుకుంటూ బతికేటటువంటి వారికి వ్యవసాయం చేసేటటువంటి వారికి పెళ్లి వయసు దాటి చాలా ప్రదేశాలలో అలాగే ఉంటున్న వారిని నేను చూస్తున్నానని అటువంటి వారికి ఉచితంగా సేవ చేసి పెళ్లిళ్లు అవటానికి ఈ వేదికఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు మేము నిర్వహిస్తున్నటువంటి గ్రూపులో మూడు వేల మందికి పైన ఉన్నారని మీ బయోడేటాను పూరించి మాకు సమర్పించినట్లయితే మీకు నచ్చిన వ్యక్తులతో మీరు మాట్లాడుకునే వీలు ఉంటుందని తెలియజేశాడు.లక్కిరెడ్డిపల్లి లో ఈ కార్యక్రమం జయప్రదం చేసినందుకు అలాగే సహకరించిన నవ్యాంధ్ర బలిజ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కెవిఎస్ ప్రసాద్, కావాలి ఆంజనేయులు, గోవిందు శ్రీకాంత్, పకీరయ్య, చెన్నూరు వెంకటసుబ్బయ్య, చక్రాలు అన్నయ్య, పత్తి కృష్ణయ్య ఫర్టిలైజర్ భాస్కర్, యనమల విశ్వనాథ్,వరుణ్, గంటా వెంకటకృష్ణ, ధనుంజయ, శంకర్ యంగయ్య, కొండయ్య, రామకృష్ణ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వధూవరులకు తల్లిదండ్రులందరికీ మధ్యాహ్నం భోజనాన్ని కె.వి ప్రసాద్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త సమకూర్చారు 56 మంది వధూవరులు బయోడేటాను సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కన్నీటి తడి కలల నుంచివైద్యురాలిగా వెలిగిన విజయం యశస్వి ప్రియ.

## అమ్మాయిలను నమ్మితే కుటుంబాలే కాదు సమాజం మారుతుంది.




**పాలకొల్లు ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి న్యూస్ :** కుమార్తెలను అబ్బాయిలతో సమానంగా పెంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే తల్లిదండ్రుల సంకల్పానికి ప్రతి రూపంగా నిలిచింది మొగల్తూరు గ్రామానికి చెందిన పాల యశస్వి ప్రి య. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరుకు చెందిన సీనియర్ పంచాయతీ కార్యదర్శి పాల శారదా శ్రీనివాస్, వరలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె అయిన యశస్వి ప్రియ వైద్య విద్యను విజయవంతంగా పూర్తిచేసి డాక్టర్‌గా అవతరించడం కుటుంబానికి, గ్రామానికి గర్వకారణమైంది.చిన్ననాటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబర్చిన యశస్వి ప్రియ నర్సాపురంలోని జేసికిలే పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి, పూలపల్లి చైతన్య పాఠశాలలో హైస్కూల్ పూర్తి చేసింది. అనంతరం విజయవాడలోని చైతన్య గోశాల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, నీట్ పరీక్షలో అర్హత సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందింది. ఏలూరులోని ఆశ్రమం వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ విద్యను పూర్తిచేసి ఇటీవల జరిగిన కార్యక్రమంలో పట్టాను అందుకుంది.చెన్నై అపోలో ఆసుపత్రి నుంచి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కృష్ణాజి శేషాద్రి చేతుల మీదుగా యశస్వి ప్రియ తన వైద్య పట్టాను స్వీకరించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా తండ్రి శారదా శ్రీనివాస్ మాట్లాడుతూ,కుమార్తెలు పుట్టినప్పటి నుంచే వారికి మంచి విద్య అందించి సమాజానికి ఉపయోగపడే స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పం చేసుకున్నాం.అమ్మాయిలని ఎప్పుడూ తక్కువగా చూడలేదు. కష్టాలొచ్చినా చదువు ఆపకుండా ముందుకు నడిపాం.యశస్వి డాక్టర్ కావడం మా జీవితంలో గొప్ప ఆనందం అని భావోద్వేగంగా తెలిపారు.భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వైద్య రంగంలో ముందుకు సాగాలని యశస్వి ప్రియ సంకల్పం వ్యక్తం చేసింది. గ్రామస్తులు ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించి సేవాభావంతో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.అమ్మాయి అనేది కుటుంబానికి భారం కాదు... ఆశల దీపం. తల్లిదండ్రుల ప్రేమ, నమ్మకం, ప్రోత్సాహం లభిస్తే ఆమె కుటుంబ గౌరవాన్ని మాత్రమే కాదు సమాజానికి మార్గదర్శకురాలిగా ఎదుగుతుంది. కూతుళ్లపై పెట్టిన ప్రతి ఆశీర్వాదం ఒక రోజు విజయంగా తిరిగి వస్తుందని యశస్వి ప్రియ కథ మరోసారి నిరూపించింది.కుమార్తెలపై విశ్వాసం ఉంచి వారికి సరైన మార్గదర్శనం కల్పిస్తే కుటుంబానికి మాత్రమే కాక సమాజానికీ గౌరవం తెచ్చిపెట్టగలరనే సందేశాన్ని శారదా శ్రీనివాస్ -- వరలక్ష్మి దంపతులు ఆచరణలో చూపించారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కొరుకు జరుగు నిరసన నిరవధిక దీక్షల్లో పాల్గొనండి.



**రుద్రవరం ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఫిబ్రవరి నెల 23, 24 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో అల్లదాత సుఖీభవ పథకం అమలు కొరకు జరుగుతున్న 36 గంటల నిరసన నిరవధిక దీక్షలో మండలంలోని కౌలు రైతుల పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామ చంద్రుడు, రుద్రవరం మండల కార్యదర్శి టి.గురెడ్డి ప్రకటన ద్వారా కోరారు. జిల్లాలో రోజురోజుకు కౌలు రైతుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నది. సొంత రైతులతో సమానంగా పంటలుపండించే కౌలు రైతులు రోజు రోజుకి అప్పలబారం పెరిగిపోయి, ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య పెరుగుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించి విధానాల వల్ల విపరీతంగా పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు, అమలు కానటువంటి మద్దతు ధరలు వీటికి తోడు అరకొర అమలవుతున్న ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు దక్కకపోవడం మూలంగా కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట రుణం, పంట నష్టపరిహారం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు మొత్తం సొంత రైతుకు మాత్రమే అందే విధంగా చట్టాలు రూపొందించడం వల్ల కౌలు రైతులకు ఎలాంటి పథకాలు దక్కడం లేదు. ఎన్నికల అవసరాల నిమిత్తం అధికార మరియు ప్రతిపక్ష పార్టీలన్నీ సమగ్రంగా కౌలు రైతు చట్టం తీసుకువస్తామని, కౌలు గుర్తింపు కార్డులు ఇస్తామనిఅంటారు. రుణాలు అందిస్తామని, ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్న తరువాత కౌలు రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండు దఫాలుగా అన్నదాత సుఖీభవ నిధుల్ని రైతులకు వేసిన ఒక్క కౌలు రైతుకు కూడా ఒక నయా పైసా పెట్టుబడి సహాయంఇవ్వకపోవడం అన్యాయమన్నారు. గత జగన్ ప్రభుత్వం కౌలు రైతులకు సమగ్రమైన చట్టం చేయలేదు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే అన్ని రకాలుగా కౌలు రైతులను ఆదుకుంటామని మాయ మాటలు చెప్పిన ప్రస్తుత కూటమిప్రభుత్వం కౌలు రైతులను నమ్మించి మోసం చేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో దేవాలయ ,ధర్మాదాయ, వక్ఫ్ భూములు, రైతుల సొంత భూములు ముందస్తు కౌలు చెల్లించి సాగు చేసుకున్న రైతులకు కనీస పెట్టుబడులకు సరిపడ దిగుబడి రాక, తమకు ఉన్న కొద్దిపాటి పొలాన్ని మరియు తమ భార్య పిల్లలకు ఉన్న బంగారు ఆభరణాలను ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు లలో మరియు ప్రైవేట్ ఫైనాన్స్ దారుల వద్ద అధిక వడ్డీలతో అప్పులు తీర్చి తీర్చలేక, అప్పుల భారంతో, అవమానంతో బ్రతకలేక ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల భార్య పిల్లలు కుటుంబ సభ్యులు దిక్కులేని వారి గా ఉంటూ, ఆర్థికంగా చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కౌ లు రైతుల పట్ల కనికరం చూపాలని, వారికి సొంత రైతుల మాదిరి అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని, పెట్టుబడి సహాయం వెంటనే ఓకే విడతలో కౌలురైతుల అకౌంట్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున మండలంలోని కౌలు రైతులందరూ 23,24వ తేదీలలో జరిగే దీక్షలో రాజకీయాలకతీతంగా పాల్గొనాలని రైతులను కోరుతూ రుద్రవరం మండలంలోని గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.

# "మన్ కీ" "బాత్" కార్యక్రమాన్ని తిలకించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 22 ::** మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు రేడియో ద్వారా ప్రసంగించే "మాన్ కీ బాత్" కార్యక్రమాన్ని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు లి ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద టీవీలో ప్రత్యక్షంగా తిలకించారు. ప్రతి నెల చివరి ఆదివారం సీఎండీ లే అవుట్ లో యధావిధిగా మన్ కి బాత్ కార్యక్రమాన్ని తిలకించడం జరుగుతుంది.లి నరేంద్ర మోడీ గారు 131 ఎపిసోడ్ ను కంబాల శ్రీనివాసరావు గారి పిలుపు మేరకు మండలంలోని ప్రతి బూత్ లో మాన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ఎరుపు ఎక్కిన కడప ఎఐటియుసి 12వ జిల్లా మహాసభలు

కదం తొక్కిన కార్మిక లోకం
భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ
కార్మికుల హక్కుల కోసం పోరాటాలే శరణ్యం
ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య
ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు




**ఫిబ్రవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కార్మికులు పోరాటాలు చేసి పాలక ప్రభుత్వాలు కార్పొరేట్, పెట్టుబడిదారుల భరతం పట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు లు పిలుపు నిచ్చారు. ఆదివారం కడప నగరంలో ఏఐటీయూసీ 12వ జిల్లా మహా సభలు సందర్భంగా కోటి రెడ్డి సర్కిల్ నుంచి ర్యాలీ ప్రారంభమై జీయాన్ కాలేజ్, సాయిబాబా థియేటర్, ఎన్టీఆర్ సర్కిల్, ఏడు రోడ్ల పొట్టి శ్రీరాములు విగ్రహం కూడళ్ళు, మద్రాస్ రోడ్ గాంధీ విగ్రహం మీదుగా నెక్ నామ్ కళాక్షేత్రం వరకు భారీ కార్మిక ప్రదర్శన ఎరుపు ఎక్కి చూపరులను ఆకర్షించింది బహిరంగ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గంపై ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం దాడి జరుగుతోందన్నారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని చెప్పారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. దీంతో వివిధ రంగాల్లో పని చేస్తోన్న కార్మికులు యజమానులకు బానిసలుగా మారవలసి వస్తుందని వివరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనం పెరగడం లేదన్నారు.భవిష్యత్తులో ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికవర్గంలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని భావించిన బీజేపీ మతం ప్రాతిపదికన కార్మికులను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మతోన్మాదం, సరళీకరణ ఈ రెండూ దేశానికి ప్రమాదమేనని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల కొత్త చట్టాన్ని సవరణ చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా వంటి స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకుంటూ వారిలో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు. స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. చిరు కార్మికులను అధికార కూటమి పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటే వారి తాటాకు చప్పట్లకు భయపడమని వారికి అండగా ఉంటామన్నారు.భవన నిర్మాణ కార్మికులకు సెస్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉండగా, దీనిని ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి స్వాగతం పలికారు జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ గారు అధ్యక్షత వహించారు. ఈ మహాసభలలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి సుబ్బరాయుడు ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామలింగారెడ్డి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా ఉపాధ్యక్షులు మంజుల శ్రీరాములు చాంద్బాషా కార్యదర్శులు మద్దిలేటి లింగన్న మస్తాన్ విఆర్ఎ సంఘం యూనియన్ నాయకులు నాగేశం ఈశ్వరయ్య ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు శివరాం మల్లీకార్జున గంగాసురేష్ బ్రహ్మం రామాంజనేయులు సుబ్బరాయుడు ప్రభావతి విజయలక్ష్మి బ్రహ్మానందరెడ్డి లక్ష్మీ నారాయణ గఫార్ హరి పిరయ్యా ఎసుబ్ బాలాజీ నాగేశ్వరరావు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి బోనాల ముఖ్య అతిథిగా టిడిపి నాయకుడు బాబు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు మౌర్య రెడ్డి



**రామాపురం ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని సరస్వతిపల్లె గ్రామం లో గల టిడిపి నాయకుడు బాబు ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా వారు ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి మరియు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్. వారి వద్ద నుండి 22,600 రూపాయల నగదు,5 మొబైల్ ఫోన్లో, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ వెల్లడి..



**కంబదూరు ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండలం లోని వై.సి.పల్లి గ్రామ చివర్లో పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు , తన సిబ్బందితో కలసి దాడి చేసి, 9 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకుని 22,600 రూపాయల నగదు ,5 మొబైల్ ఫోన్లు, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు.జిల్లా ఎస్పీ జగదీశ్, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు,రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ వారి ఆదేశాల మేరకు ,దాడులను చేపట్టామని ఆయన చెప్పారు..వీరిపై కేసు నమోదు చేసి ,రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టు కు తరలించనున్నామని ఆయన తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే పేకాట, బిల్లాట, మట్కా , ఆన్లైన్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు కానీ, అక్రమంగా ఇసుక , మట్టి తరలింపు వంటివి కొనసాగినట్లు తెలిస్తే , 9490108374 అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేయాలని ఆయన మండల ప్రజలను కోరారు.

# ఓబుల్ రెడ్డిగారిపల్లె దిగువ హరిజనవాడ లో ఆలయ నిర్మాణపనులను పరిశీలించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** రామాపురంమండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్ రెడ్డిగారిపల్లె దిగువ హరిజనవాడలో నిర్మాణ దశలో ఉన్న శ్రీరామాలయాన్ని ఆదివారం స్థానిక ప్రజలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ హయాంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల నిధులను మంజూరు చేయించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఆలయం ఇది పల్లె ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.దిగువ హరిజనవాడ వాసులతో శ్రీకాంత్ రెడ్డి మమేకంసొంత గ్రామంలోని దిగువ హరిజనవాడకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి దళితులు ఘన స్వాగతం పలికారు. పెద్దలు, యువత, మహిళలు హర్షధ్వానాలతో ఆయనను ఆహ్వానించారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ మమేకమయ్యారు.స్థానిక దళితులు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం తమ అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తుచేశారు. గ్రామంలోని ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల శ్రీకాంత్ రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చీలు రోడ్ సెంటర్‌లో గరుడాచలం నాయుడు విగ్రహం

-- మహాత్యాగికి శాశ్వత స్మరణ

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చొరవ అభినందనీయం



**బాపట్ల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** సమాజంలో దాతృత్వానికి నిలువుటద్దంగా నిలిచిన మహాత్యాగి పేరం గరుడాచలం నాయుడు స్మారకంగా బాపట్ల పట్టణం చీలు రోడ్ సెంటర్‌లో విగ్రహం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు, టిడిపి సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య పేర్కొన్నారు.ప్రైవేట్ కార్యక్రమం నిమిత్తం బాపట్లకు విచ్చేసిన తులసి రామచంద్ర ప్రభు, ఉగ్గిరాల సీతారామయ్యలను బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం కమిటీ చైర్మన్ గట్టుపల్లి తులసి కుమారి ఆహ్వానించారు. అనంతరం వారు తూర్పు సత్రాన్ని సందర్శించి గరుడాచలం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మీడియాతో మాట్లాడిన తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ, సంపాదించిన ఆస్తిని పేదల కోసం ధారపోసిన గరుడాచలం నాయుడు వంటి మహనీయులు అరుదుగా పుడతారని అన్నారు. ఆయన త్యాగస్ఫూర్తి వల్లే నేడు వేలాది కుటుంబాలు స్థిర నివాసం పొందాయని గుర్తుచేశారు. తూర్పు సత్రం అభివృద్ధికి తులసి సీడ్స్ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.ఉగ్గిరాల సీతారామయ్య మాట్లాడుతూ, గరుడాచలం నాయుడు సేవలను భావితరాలకు పరిచయం చేసే విధంగా విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహనీయులను స్మరించుకోవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, గరుడాచలం నాయుడు ఆశయాల సాధనకు తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తూర్పు సత్రం కమిటీ సభ్యులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన కమలాపురం ఎమ్మెల్యే



**ఫిబ్రవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఏపీ మార్క్ఫెడ్ నాఫెడ్ ఆధ్వర్యం లో సెనగల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్ ఎడిఎ నరసింహరెడ్డి లతో కలసి ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి. కమలాపురం మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రంలో శనగలు పరిశీలించి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, కొలతలు కరెక్ట్ గా చుడాలని ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, ఏవో సరస్వతి వాసుదేవరెడ్డి ఖాదర్బాషా రాజుపాలెం అంకిరెడ్డి వల్లూరు నాగేశ్వర్ రెడ్డి నియోజకవర్గ రైతులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ కుమార్




**చింతూరు ఫిబ్రవరి 22.ప్రజలు జ్యోతి :** గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని చింతూరు ఎస్పి బొడ్డు హేమంత్ ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చ్ 23 వరకు జరగబోతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు చేసిన ఏర్పాట్లు గురించి కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రూములోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ జరక్కుండా చూడాలని కోరారు. పోలీస్ బందోబస్తు కు ఎంతమందిని పంపాలో అడిగి తెలుసుకున్నారు. పరీక్షల విధానంపై సూచనలు సలహాలు కళాశాల సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీతో పాటు చింతూరు ఎస్సై రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జోడు రథోత్సవానికి వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం



**హోళగుంద, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి న్యూస్** –హాలహర్వి మండల పరిధిలోని గూల్యం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన గాదిలింగేశ్వర స్వామి, సిద్దేశ్వర స్వామిల జోడు రథోత్సవానికి వెళ్తున్న భక్తులకు ఆదివారం మండల పరిధిలోని కోగిలతోట రోడ్డులో ఉన్న వర బసవేశ్వర స్వామి గుడి వద్ద హోళగుంద భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆంధ్ర రాష్ట్రం తో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి జోడు రథోత్సవాన్ని తిలకించేందుకు అశేష భక్తజనం తరలి వెళ్లారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హోళగుంద, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి న్యూస్** –మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు గిరి స్వామి,మనోహర్ స్వామి మాళ మల్లేశ్వర స్వామివారికి అభిషేకం,బిల్వ అర్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు నిర్వహించారు.ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# కిర్లంపూడిలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ముద్రగడ గిరిబాబు

**--శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి**

**--సేనాపతి కన్నబాబు,విజయ దంపతులకు గిరిబాబు అభినందన**





**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు .కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ సందర్భ ంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై నా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముద్రగడ చినబాబు,గణేశుల రాంబాబు,గణేశుల లక్ష్మణరావు,పెంటకోట నాగబాబు,ఐ.జి ఇబ్రహీం,ముద్రగడ సుదీప్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవము

## డ్రాయింగ్ కాంపిటీషన్



**ఫిబ్రవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఆదివారం స్థానిక రోటరీ కంటి ఆసుపత్రి సభా భవనంలో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవం సందర్భంగా లైఫ్ ఆఫ్ ట్రీ అనే అంశంపై 8,9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్ లో 3 వందల మందికి పైగా విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారని 8వ తరగతి విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో జి వాసిని గీతాంజలి స్కూల్ ఎస్ పరహన ఇస్లామిక్ స్కూల్ రిజ్వానా జీవనజ్యోతి స్కూల్ విద్యార్థులు 9వ తరగతి విభాగంలో కేవీ మహీధర్ రెడ్డి టీవిఆర్ హైస్కూల్ ఎస్ కాజా మహమ్మద్ అలీ ఎస్వీబీ గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ విజేతలుగా నిలిచి నగదు జ్ఞాపిక ప్రశంస పత్రాలను 100 మంది పైగా విద్యార్థులకు మెడల్స్ బహూకరించడం జరిగినదని పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలు కొవ్వూరు రమేష్ రెడ్డి జి శ్రీధర శర్మల సహకారంతో అందించామని కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ రొటేరియన్ బేపారి జాకీర్ అహ్మద్ భోజన వసతిని ఏర్పాటు చేశారని వారికి రోటరీకుల పక్షాన అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి యు విభూ కృష్ణ ఐపీఎస్ వారి సతీమణి శ్రీమతి సుస్మిత రామనాథన్ ఎస్ టి పి ఓ జంగారెడ్డిగూడెం లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు నిరంతరం అంకితభావంతో ఇష్టపూర్వకంగా చదివి పెద్దల గురువుల తల్లిదండ్రుల మార్గదర్శనంలో మీరందరూ ఉన్నతంగా ఎదగాలని ఆ దిశగా మీరంతా కృషి చేయాలని మా స్థానంలో మిమ్మల్ని మేము చూసే స్థాయికి మీరు ఎదగాలని ఆశిస్తున్నామని సృష్టిలోని సమస్త జీవరాశికి మూలాధారము జీవనాధారము అయిన చెట్టు పైన లైఫ్ ఆఫ్ ట్రీ అనే థీమ్ డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని 300 మంది పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొని మీ ప్రతిభను కనబరిచి పెయింటింగ్ వేయడం ఆనందదాయకమని కొని యాడారు. ఇటువంటి పోటీ పరీక్షలలో మీరు పాల్గొంటూ మీ భవిష్యత్తుకు బంగారు బాటలు దిద్దుకోవాలని రోటరీ క్లబ్ వారు రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవం ను పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన ఇటువంటి గొప్ప కార్యక్రమంలో మమ్ములను భాగస్వాములను చేసినందుకు ప్రెసిడెంటు గజ్జల వెంకటేశ్వర రెడ్డి రోటేరియన్స్ అందరికీ పేరుపేరునా అభినం దనలు తెలియజేస్తున్నామని పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు వారి పాఠశాలల యాజమాన్యం గురువులు తల్లిద ండ్రులకు ప్రశంసాపూర్వక అభినందనలు తెలియజేశారు.

# దర్భగూడెంలో మిన్నంటిన ఆధ్యాత్మిక చైతన్యం శ్రీ భూలక్ష్మి అమ్మవారి వేడుకల్లో రెండో రోజూ నృత్య నీరాజనం.

**ఫిబ్రవరి.. 22 (జీలుగుమిల్లి /ప్రజాజ్యోతి) :** మండలంలోని దర్భగూడెం గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ భూలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. భక్తుల కోలాహలం, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం పులకించిపోయింది.

**హృదయాలను హత్తుకున్న 'శ్రీ డాన్స్ అకాడమీ' ప్రదర్శనలు**

రెండో రోజు వేడుకల్లో భాగంగా నాట్య ప్రవీణ శ్రీనివాస్ ఆళ్ళ సారథ్యంలో తాడేపల్లిగూడెం శ్రీ డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద మరియు వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు భక్తుల హృదయాలను తాకాయి. కళాకారుల అభినయాన్ని మెచ్చుకుంటూ ఆలయ కమిటీ వారు వారిని అభినందించి మెమెంటోలు అందజేశారు.

**దాతల సహకారం – కళాకారుల ప్రోత్సాహం**

ఈ కార్యక్రమ నిర్వహణకు దాతలు సున్నం ఉషారాణి సురేష్ (సర్పంచ్), అంబటి పుల్లారెడ్డి కుమారుడు వీర రాఘవ రెడ్డి, పైడిమర్ల ప్రసాద్ రెడ్డి, అలవాల పెద్దబ్బులు, చిన్న అబ్బులు, పరెడ్డి పిచ్చి రెడ్డి, కోనేటి హనుమంతరావు అందించిన ఆర్థిక సహాయం ఎంతో అభినందనీయమని కమిటీ పేర్కొంది. భక్తులకు కనువిందు కలిగించేలా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన దాతలకు, విజయవంతం చేసిన భక్తులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.



**మూడో రోజు: కనుల పండువగా గ్రామ సేవ (ఊరేగింపు)**

ఆదివారం మూడో రోజు కావడంతో భక్తుల రద్దీ సాధారణం కంటే అధికంగా కనిపించింది. అమ్మవారి సన్నిధిలో వేద మంత్రోచ్ఛారణల మధ్య కలశస్థాపన, అఖండ దీపారాధన, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం వివిధ మేళతాళాలు, సుందరాకాండ పారాయణాల మధ్య శ్రీ భూలక్ష్మి అమ్మవారి గ్రామ సేవ (ఊరేగింపు) అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



**ముగింపు దిశగా ఉత్సవాలు**

ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ "మంగళవారం ఐదవ రోజుతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. జాతర మహోత్సవాలు ఇంత అద్భుతంగా జరగడానికి సహకరిస్తున్న పోలీసు, రెవెన్యూ, మీడియా శాఖలకు మరియు భక్తులకు ధన్యవాదాలు. రాత్రి సమయాల్లో జరిగే వినోద, సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి.వచ్చే రెండు రోజులు కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ కోరింది.

# పోలవరంలో రూ.3.3 కోట్లతో బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన

**గ్రామస్తులు తమ చిరకాల వాంఛ అయిన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించినందుకు నేతలకు అభినందనలు తెలియజేశారు.**

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు**

**పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు**

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**

**ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**





**ఫిబ్రవరి 22.. పోలవరం ప్రతినిధి ( ప్రజాజ్యోతి ) :** మండలంలోని మారుమూల గ్రామాల రహదారులకు మహర్దశ పట్టనుంది.ఆదివారం ఇటుకలకోట గ్రామం నుండి రేపల్లెవాడ జంక్షన్ వరకు రూ.3.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన బి.టి. ( బీటీ ) రోడ్డు నిర్మాణ పనులకు ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఘనంగా శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

**కూటమి ప్రభుత్వంతోనే రోడ్లకు పూర్వవైభవం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్వవైభవం తెస్తోందని కొనియాడారు.

రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల నిధులతో గుంతల పూడ్చివేత, మరమ్మతులతో పాటు నూతన రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని తెలిపారు.

ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుల కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

?రోడ్డు నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టరును ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సున్నం చంద్రమ్మ ఇటుకలకోట సర్పంచ్మంగిన వెంకటరమణ (కొండ) టిడిపి మండల అధ్యక్షుడుగునపర్తి సత్యనారాయణ (చిన్ని) జనసేన మండల అధ్యక్షుడుకోడి శ్రీనివాస్ ఐటీడీపీ అధ్యక్షుడుకరిబండి నాగరాజు బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడుమరియు పలువురు నీటి సంఘం అధ్యక్షులు, జనసేన, టిడిపి, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామస్తులు తమ చిరకాల వాంఛ అయిన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించినందుకు నేతలకు అభినందనలు తెలియజేశారు.

# గుత్తి కోటలో వెలసిన శ్రీ గుత్తి కోట లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవము మరియు స్వామి మాల ధరించిన భక్తుల ఇడిముడి కార్యక్రమం



**గుత్తి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో గుత్తి కోటలో వెలసిన శ్రీ భూనిల సమేత గుత్తి కోట లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవము మరియు గుత్తి పరిసర ప్రాంతాలలో నూరుకు పైగా భక్తులు స్వామివారి మాలలు ధరించి ఈరోజు 42 రోజులు తర్వాత ఇరుముడి కార్యక్రమం ఈ కార్యక్రమానికి గుర్తు పట్టణ నలుమూలల ప్రాంతాల నుంచి భక్తులు రావడం జరుగుతుంది ఉదయం 9 గంటలకు స్వామివారి కల్యాణం జరుగుతుంది అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది తర్వాత ఐదు గంటల నుండి స్వామివారు గరుడ సేవా కార్యక్రమం గుత్తి కోట నుండి గుత్తి వీధుల గుండా స్వామివారు దర్శనం ఇస్తారని గుత్తి కోట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ తెలియజేశారు

# సమర శంఖం మహా ధర్నాను జయప్రదం చేయండి

**-- ఎస్ టి యు**




**హొళగుంద ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి న్యూస్** – రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సుమారు రెండు సంవత్సరాలు పూర్తి కావచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ప్రభుత్వం విఫలమైందని తెలుపుతూ ఈనెల 25వ తేదీన ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన చలో విజయవాడ సమర శంఖం మహాధర్నాను జయప్రదం చేయాలని మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్టియు గౌరవ అధ్యక్షులు పోతురాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం క్రమ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి ఉద్యోగులకు 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి వెంటనే పిఆర్సి అమలు చేయాలని అలాగే, పిఆర్సి అమ్ములు ఆలస్యం అవుతున్నందుకు 30% ఐఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబరు దొడ్డబసప్ప, మండల ఆర్థిక కార్యదర్శి కే శ్రీనివాసులు, వై వెంకటేష్ ఎం ధనుంజయ ఎం ఈరన్న, శేఖరప్ప సీనియర్ నాయకులు గాదిలింగప్ప, శంకరాబాయి, వై మారేషా, జగదీష్, తిప్పేరుద్ర, రవి నాయక్ ,హనుమక్క బాయి, పోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ప్రత్తిపాడు 'అఖిల్' విద్యార్థుల ప్రతిభ







**- అంతరాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట**

**- జోషిత, అమోఘలకు ప్రథమ స్థానాలు**

**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఇటీవల అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్‌లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడుకు చెందిన అఖిల్ విద్యా సంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన క్రీడాకారులతో తలపడి, తమ మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యంతో పలు పతకాలను కైవసం చేసుకుని పాఠశాలకు, ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో పాల్గొన్న దొడ్డి జోషిత తనదైన శైలిలో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ బహుమతి సాధించగా, జూనియర్ విభాగంలో రాజాల అమోఘ అద్భుత పోరాట పటిమను కనబర్చి విజేతగా నిలిచారు. వీరితో పాటు నలగట్ల నిశాంత్, తుమ్మల దుర్గా రేష్మ, కడారి సాత్విక్‌లు తమ తమ విభాగాల్లో అద్భుతంగా రాణించి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా అఖిల్ విద్య సంస్థల అధినేత ఇనకోటి గంగాధర్, ప్రిన్సిపాల్ ఇనకోటి సునీతలు మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతో పాటు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కరాటే వంటి విద్యలు ఆత్మరక్షణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కోచ్‌ల శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ ఘనత సాధ్యమైందని వారు కొనియాడారు. పతకాలు సాధించిన విజేతలను ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో వీరు జాతీయ, స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# జీరో పాయింట్ వద్ద కృష్ణపట్నం దుకాణాలు పరిశీలన.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** జీరో పాయింట్ వద్ద నడుస్తున్న చిరు వ్యాపారాలను అదాని ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ రాజేష్ రంజాన్ ఆదివారం పరిశీలించారు. గతంలో కృష్ణపట్నం పోర్టులో వ్యాపారం చేస్తున్న 15 మంది ఈ ప్రాంతంలో వ్యాపారాలను మార్చారు. ఏకేపీఎల్ యాజమాన్యం బొగ్గు లారీలకు జీరో పాయింట్ వద్ద పార్కింగ్ ఇవ్వడం వల్ల చిరు వ్యాపారస్తులు ఇక్కడ వ్యాపారం చేస్తున్నారు. చిన్న చిన్న సదుపాయాలతో వ్యాపారంసాగిస్తూ ఉన్నారు. ఒకవైపు దుమ్ము మరోవైపు ఎండ ఇంకొకవైపు వర్షాలతో వ్యాపారాలు సాగించలేకపోతున్నామని సదుపాయాలు కల్పించాలని సి ఎస్ ఆర్ హెడ్ హెడ్ రాజేష్ రంజన్ కు వ్యాపారస్తులు విజ్ఞప్తి చేశారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యంతో మాట్లాడి రేకుల షెడ్లు నిర్మాణం చేస్తూ సదుపాయాలు కల్పిస్తామని కృష్ణపట్నం చిరు వ్యాపారస్తులకు ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆయన పలు దుకాణాల్లో కొంత వ్యాపారం చేశారు.

# పొలాలకు అందని సాగునీరు

## బీటలు వారుతున్న పొలాలు.

## ఆందోళనలో చందలూరు రైతులు

**రుద్రవరం ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగు గంగా 20వ ఉప ప్రధాన కాలువకు సాగునీరు పారకపోవడంతో చందలూరు గ్రామ సమీపంలో దాదాపు 300 ఎకరాలు వరి పంట దెబ్బతినింది. నీరు పారించేందుకు కాలువపైపై అధికారులు పర్యవేక్షణ కొరవడింది. కనీసం కాలువ నుంచి ఎంత దూరం పారుతుంది ఎక్కడ అడ్డంకులు ఉన్నాయి అనేవి ఏవి పరిశీలించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. మండల పరిధిలోని చందలూరుకు గ్రామ సమీపంలో చెరువు ఉంది. అలాగే తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి రుద్రవరం ఆర్ కొత్తపల్లి గ్రామాల మీదుగా చెరువు వరకు 20వ ఉపకాలవ ఏర్పాటు చేశారు. ఈ కాల్వ మరియు చెరువు పరిధిలోని రబీ సీజన్ కింద రైతులు వందలాది ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతము





పంట కీలక దశలో ఉంది. గత కొద్దిరోజులుగా 20వ బ్లాకు ఉపకాలవ నుంచి. సాగునీరు పారకపోవడంతో వరి పంట ఎండు ముఖం పట్టింది. అలాగే ఎండల తీవ్రతకు పొలాలు బీటలు వాడుతున్నాయి ఈ సమయంలో సాగునీరు అందకపోతే పెట్టిన పెట్టుబడులన్నీ రాక పూర్తిగా అప్పుల్లో కొరకు పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఈ సమస్య పైకఆ కాలువ ఏఈ శిరీష రెడ్డి ని వివరణ కోరగా ప్రధాన కాలువ నుంచి 20వ ఉపకాలవకు. 12 సెంటీమీటర్ల మేర నీరు విడుదల చేశామని ఆ నీరు పారుతోందని అయితే చందలూరు వరకు నీరు వెళ్లడం లేదన్న విషయం తమ దృష్టికి రాలేదని అన్నారు. వెంటనే పరిశీలించి ఆ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి అనుమతితో 20 ఉపకాలవకు సాగు నీరు అదనంగా విడుదల చేయించి రైతులకు అందేలా చూస్తామని తెలిపారు.

# జాతీయ రహదారి 30 పై కారు ప్రమాదం. డ్రైవర్ మృతి



**చింతూరు ఫిబ్రవరి 22ప్రజాజ్యోతి :** చింతూరు మండలం సింగన్నగూడెం గ్రామం వద్ద తమిళనాడు నుంచి ఒరిస్సా వెళుతూ ఆదివారం తెల్లవారుజామున సింగన్నగూడెం గ్రామం చేరుతుండగా ఓవర్ స్పీడ్ తో వెళుతున్న కారు ఎడమవైపు ఉన్న రైలింగ్ ను ఢీకొనటంతో డ్రైవర్ పరేష్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న చింతూరు, ఏఎస్పి హేమంత్ ఎస్ఐ రమేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గాయాలైన జలమతి, బసంతి, పార్వతి,లిజమా గౌరీ, రాటి అనే . వారిని108 వాహనం ద్వారా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్సలు నిర్వహించారు. మృతి చెందిన పరేష్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. బాధితుల ఫిర్యాదు మేరకు చింతూరు ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాలికల రక్షణే ప్రాధాన్యం హాస్టల్‌లో శక్తి బృందం చైతన్య యాత్ర

## స్వీయరక్షణ, సైబర్ భద్రతపై ప్రత్యేక మార్గదర్శనం



**బాపట్ల ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాలికల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా బాపట్ల పట్టణం తహసీల్దార్ కార్యాలయం రోడ్‌లోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో ప్రత్యేక అవగాహన--పరస్పర చర్చా కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ నిర్వహించింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మార్గదర్శకత్వంలో శక్తి హెడ్‌క్వార్టర్స్ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.కార్యక్రమంలో బాలికలతో ప్రత్యక్షంగా మాట్లాడిన పోలీసులు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, సహాయం కోసం ఎలాంటి మార్గాలు వినియోగించాలి అనే అంశాలను వివరించారు. శక్తి యాప్ ద్వారా తక్షణ సహాయం పొందే విధానం, హెల్ప్‌లైన్ సేవల వినియోగం, ఫిర్యాదు నమోదు ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించారు.అనుచిత ప్రవర్తనను గుర్తించే పద్ధతులు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ పై సరళమైన వివరణతో పాటు, సంఘటనలను దాచిపెట్టకుండా నమ్మకమైన పెద్దలతో పంచుకోవాలనే సందేశాన్ని ఇచ్చారు. సోషల్ మీడియా వేదికల్లో అపరిచితులతో సంభాషణలో జాగ్రత్తలు, ఫేక్ అకౌంట్లు, మోసపూరిత లింకుల ప్రమాదాలపై ఉదాహరణలతో చైతన్యం నింపారు.మాదకద్రవ్యాల బారిన పడితే ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరించి, విద్యార్థినులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. హాస్టల్ పరిసరాల్లో భద్రతా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు.శక్తి బృంద సభ్యులు వేణు, ముని బాబు, జానకి, స్వప్న పాల్గొని విద్యార్థినుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది కూడా పాల్గొన్నారు. చర్చాత్మకంగా సాగిన ఈ కార్యక్రమం బాలికల్లో ధైర్యం, అప్రమత్తత పెంచిందని నిర్వాహకులు తెలిపారు.బాలికల భద్రతకు సంబంధించిన ఇటువంటి చైతన్య కార్యక్రమాలు దశలవారీగా కొనసాగుతాయని జిల్లా పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

# దేశ ప్రతిష్టను మసకబార్చే చర్యలకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాన్ని ఖండించిన బిజెపి నాయకులు

## గుంతకల్లు లో ఉన్నటు వంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస్తవాలను మరచి సబ్జెక్టు పైన అవగాహన లేకుండా రాజకీయంగా విమర్శలు చేయడం మానుకోవాలి



**గుంతకల్లు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** దేశ ప్రతిష్టను మసకబార్చే చర్యలకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలను మానుకోవాలని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి, బీజేపీ న్యూ టౌ పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన నిర్వహించి నటు వంటి భారత్ 2026 ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ యొక్క సదస్సులో 70 ప్రపంచ దేశాల నుండి ప్రముఖుల హాజరైన సభలో భారత గౌరవాన్ని కాపాడాల్సిన ప్రముఖ ప్రతిపక్ష కాంగ్రె స్ పార్టీ యువజన కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేస్తూ అర్ధ నగ్నంగా నిరసన తెలియజేయ డం భారత దేశ ఔనత్యాన్ని గౌరవాన్ని ప్రతిష్టను కించపరిచే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేట ని,ఈ యొక్క చర్యను యావ త్ భారతదేశంలో ప్రతి ఒక్కరు ఈ యొక్క చర్యను ఖండించ డం జరిగింది. రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యం పట్ల భారత జాతీయ వాదం పట్ల ఏమాత్రం గౌరవం లేని కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వెంటనే క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకు కూడా ఏమాత్రం జాతీయభా వం పై గౌరవం లేదు, అంతేకా దు ఆ యొక్క అంశంపై దేశ వ్యాప్తంగా మరియు మన జిల్లా లో కూడా బీజేవైఎం ఆధ్వర్యం లో నిరసన తెలియజేయడం జరిగింది.అయితే స్థానిక గుంతకల్లు లో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస్తవాలను మరచి సబ్జెక్టు పైన అవగాహన లేకుండా రాజకీయంగా విమర్శలు చెయ్యడమే కాకుండా పార్టీకి ఏమాత్రం సంబంధం లేని ధార్మిక సంస్థలైనటువంటి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ ఆ యొక్క సంస్థల పైన విమర్శిం చడం వారిని తీవ్రంగా ఖండిస్తు న్నామని,సోషల్ మీడియా మరియు పత్రిక మీడియా సమక్షంలో ప్రకటన చేసేటప్పు డు సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలి కులాల పరంగా గాని మతాల పరంగా గాని ధార్మిక సంస్థల పరంగా గాని మాట్లాడే టప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడా లని లేకపోతే ప్రతి కూల పరిస్థితులకు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించ డం జరిగింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం మరియు నాయకులు బుద్ధి తెచ్చుకొని జాతీయవాదాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షమైన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రధాన ప్రతి పక్షం అంటే గౌరవాన్ని వారి విలువల్ని కాపాడే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నడుచుకునే సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆ దిశగా ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ నాయకులకు తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.

# గ్రామాల్లో మున్సిపాలిటీ సమస్యలకు తక్షణ పరిష్కారం

## -- ఏటూరు రామచంద్రారెడ్డి





**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22 :** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని నయనవారిపల్లె, పెద్ద ముసలి రెడ్డి పల్లె, కొన్నేపల్లి గ్రామాల్లో నెలకొన్న మున్సిపాలిటీ సమస్యలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏటూరు రామచంద్రారెడ్డి తక్షణ పరిష్కారం చూపించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మరియు శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు, కడప కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో శుక్రవారం ఏటూరు రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీటి సరఫరా వంటి సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యల తీవ్రతను తెలుసుకున్న ఆయన, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పరిశుద్ధ కార్మిక సిబ్బంది తక్షణమే స్పందించి మున్సిపాలిటీ పనులను ప్రారంభించారు. డ్రైనేజీ నీటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా బ్లీచింగ్ చల్లించి, శుభ్రత చర్యలు చేపట్టారు.ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపించిన ఏటూరు రామచంద్రారెడ్డిని గ్రామస్తులు అభినందించారు.--- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏ.ఆర్.సి.ఆర్

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు.

**వైసీపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 9 మంది అరెస్ట్.**

**ఆరు బైకులు,ఐదు సెల్ ఫోన్లు,ఇరవై రెండు వేల ఆరువందల రూపాయలు స్వాధీనం చేసుకున్న పోలీసులు.**

**జిల్లా ఎస్పీ.పి.జగదీష్ – సీఐ.నీలకంఠేశ్వర్ ఆదేశాల మేరకు స్పెషల్ దాడులు.**



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి).:** నేడు జిల్లా ఎస్పీ పి.జగదీష్.కళ్యాణదుర్గం డిఎస్పి.రవిబాబు.సీఐ నీలకంఠేశ్వర్ వారి ఆదేశాల మేరకు కంబదూరు మండలం వైసీపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు అందిన సమాచారం మేరకు కంబదూరు మండల ఎస్సై.లోకేష్ ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న వారిపై దాడులు చేపట్టగా,9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆరు బైకులు,ఐదు సెల్ ఫోన్లు,నగదు డబ్బులు 22వేల 600 రూపాయలు పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.అదేవిధంగా వీరిపై ఎస్సై.లోకేష్ మీడియాతో వివరిస్తూ,పట్టుకున్న ముద్దాయిలు వారిపై కేసు నమోదు చేసి కళ్యాణదుర్గం కోర్టుకు హాజరు పరుస్తామని తెలపడం జరిగింది.అదే విధంగా కంబదూరు మండల పరిధిలోని సుమారు 42 గ్రామాల్లో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా,అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎస్సై.లోకేష్ మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది.కాబట్టి ఈ విషయాలను గ్రామాలలో గొడవలకు మహిళల పట్ల అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గమనించి ఇలాంటి విషయాలకు దూరంగా ఉండాలని వివరిస్తూ.ఈ దాడులలో ముద్దాయిలు పట్టుకోవడంలో కృషి చేసిన కంబదూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్సై.లోకేష్ అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కంబదూరు మండల ప్రజలు ఎస్సై లోకేష్ గారికి మండల వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా,గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటున్న కంబదూరు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ 42 గ్రామాల ప్రజలపై పోలీసులు చూపుతున్న శ్రద్ధపై,వారు చేస్తున్న విధులపై స్థానిక ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సి.ఐ. కృష్ణా రెడ్డి కుమార్తె నిక్షితార్థానికి హాజరైన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి





ఉత్సవ్ కన్వెన్షన్‌లో సి.ఐ. కృష్ణా రెడ్డి కుమార్తె నిక్షితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఎటూరి రామచంద్రారెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను మరింత సందడిగా మార్చారు.

# గుడిసె దగ్ధం ఆస్తి నష్టం తప్పిన పెను ప్రమాదం



**శిరివెళ్ళ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఒక గుడిసె దగ్ధం అయ్యింది. పెను ప్రమాదం తప్పింది. బాధిత కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టం చెవి చూశారు. కోటపాడు గ్రామంలోని బడి తల సుబ్బరాయుడు సుబ్బలక్ష్మిల నివసించే గుడిష ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల నిప్పు అంటుకొని అగ్నికి ఆహుతి అయ్యాయి. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి ఉంటే పెను ప్రమాదం జరిగేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టి మంచం,టీవీ, గ్యాస్ సిలిండర్, నాలుగు తులాల బంగారం, బియ్యం టిక్కీలు మూడు రెండు లక్షల నగదు నష్టపోయామని బోరుణ విలపించారు. అధికారులు స్పందించి తక్షణమే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వైకాపా కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరామరెడ్డి



**గుంతకల్లు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** మండలంలోని నెలగొండ గ్రామం వైకాపా కార్యకర్త వాల్మీకి చిన్నరామన్న గత వారం క్రిందట అనారోగ్యం తో బాధపడుతూ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి రావడంతో విషం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి ఆదివారం నెలగొండ గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శిస్తూ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట ఓబులాపురం సర్పంచ్ రమేష్ రెడ్డి, నెలగొండ వైఎస్ఆర్సిపి నాయకులు జి. కిష్టప్ప ,పాటిల్ జయరామిరెడ్డి, వైయస్సార్ సిపి గ్రామ అధ్యక్షు డు చాముండి, సింగరయ్య గారి సుంకన్న, పోలింగ్ బూత్ మండల ఉపాధ్యక్షులు ఆది, పల్లి నారాయణస్వామి, వై.శ్రీనివాసులు, గంగా ,సునీల్, రాజేష్, కార్తీక్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ రంగంలో చిరస్మరణీయుడు బొడ్డేపల్లి రాజగోపాల్

**– జిల్లా చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి**

**– ఆయన నాయకత్వం భావితరాలకు స్ఫూర్తిదాయకం**

**– రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్**

**– రాజగోపాల్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళాలి**

**– ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస రావు**





**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి అని బొడ్డేపల్లి రాజగోపాల్ రావు అని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు.శ్రీకాకుళం సింహదారం,పి. ఎన్ కాలనీ ,7 రోడ్ జంక్షన్ ,కొత్త రోడ్డు వద్ద శ్రీకాకుళం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి గోపాల రావు 34 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూన రవికుమార్,ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని రాజగోపాల్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాజకీయ దిగ్గజంగా పేరొందిన బొడ్డేపల్లి రాజగోపాల్ వరుసగా ఆరు పర్యాయాలు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యునిగా సేవలందించి ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. రాజకీయంలో రారాజుగా నిలిచిన ఆయన ఎంతో మంది ప్రముఖ నాయకులకు మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. వంశధార ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించడంలో ఆయన చేసిన అద్వితీయమైన కృషి చేశారన్నారు. ఓసీ జాబితాలో ఉన్న పలువురిని బీసీ జాబితాలో చేర్పించేందుకు కృషి చేసి వారి ఆర్థిక వెనుకబాటు తగ్గించేందుకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆరుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన అతను ప్రజల్లో హృదయాల్లో ఎంతో విశ్వాసాన్ని నింపారన్నారు. పార్లమెంట్ సభ్యునిగా జిల్లా ఖ్యాతిని డిల్లీ వరకు ఇనుపడింపజేసిన వ్యక్తి అని తెలిపారు.అతని ఆశయాలు ,సిద్ధాంతాలు భావితరాలకు మార్గదర్శకం అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస రావు మాట్లాడుతూ బొడ్డేపల్లి రాజగోపాల రావు ఒక వ్యక్తి కాదు అని వ్యవస్థ అని కొనియాడారు. అన్ని కులాలకు సమాప్రాధాన్యత ఇస్తూ ఆనాటి రాజకీయాల్లో .మహోన్నత భక్తిగా ఎదిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ,సనపల సత్యవతి ఎస్.పి నాయుడు , పప్పల రమేష్ ,దుంపల వెంకటరావు , చింతాడ రామ్మోహన్ , సనపల నారాయణ రావు ,పైడి సాంబ మూర్తి , సీపాన రామారావు , డాక్టర్ సూర్యం , బుడుమూరు శ్రీరామ్మూర్తి , కొత్తకోట శ్రీనివాస రావు , బెండి శ్రీనివాస రావు, తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం

**– ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడం దుర్మార్గం**

**– బాధ్యతగల ప్రతిపక్షానికి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే హక్కు ఉంది**

**– రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో పెరుగుతున్న రౌడీయిజం**

**– అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని పాలకవర్గం గుర్తించాలి**

**– మాజీ మంత్రి జోగి రమేష్ ను కలిసిన కూటమి పై మండిపడ్డ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగి రమేష్‌ను మాజీ తమ్మినేని సీతారాం ఆదివారం ఇబ్రహీంపట్నంలోని ఆయన స్వగృహంలో కలిశారు. కూటమి ప్రభుత్వ ప్రతీకార చర్యల వల్ల జోగి రమేష్ మరియు ఆయన కుటుంబ సభ్యులు పడిన ఆవేదనను, ఎదుర్కొన్న ఇబ్బందులను ఈ సందర్భంగా తమ్మినేని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బాధ్యత గల ప్రతిపక్షంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే హక్కు తమకు ఉందని, కానీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే భౌతిక దాడులకు తెగబడుతున్నారని , నియంతృత్వ పాలనకు కూటమి పాలన ఒక నిదర్శనమన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి వైసీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలే ద్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు.తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో అనవసర రాద్ధాంతం చేసి ప్రభుత్వం అబాసుపాలైందని, అలాగే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను జోగి రమేష్ సమర్థవంతంగా ఎండగట్టారని గుర్తు చేశారు. ఈ కారణంతోనే ఆయనను టార్గెట్ చేస్తూ 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడితే కూటమి సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, జోగి రమేష్ కుటుంబానికి వైఎస్సార్సీపీ శ్రేణులన్నీ అండగా ఉంటాయని తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు , దౌర్జన్యాలను ప్రజలు మర్చిపోరని,ప్రజలే తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. తమ్మినేని తో పాటు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయి రాష్ట్రా ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి కడప జిల్లా కార్యదర్శిగా కొలిశెట్టి రమణయ్య



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 22,( ప్రజా జ్యోతి) :** 1986వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీలో చేరినటువంటి కొలిశెట్టి రమణయ్య ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తూ ఎంతో మంది కార్యకర్తలకు ఆదర్శవంతంగా ఎదిగిన వ్యక్తి. ఆయన హుందాతనం, మంచితనం, మానవత్వం కలిగిన వ్యక్తిగా పార్టీ సీనియర్ నాయకులకు ఎంతోకాలంగా పరిచయం ఉన్న కార్యకర్త. పార్టీ ఆదేశానుసారం పార్టీ కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యకర్తలందరిని ఉత్సాహపరచడం ఆయన నైజం. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడ తడబడని వ్యక్తిత్వం. ఇటీవల ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేపట్టినప్పటి నుండి ముఖ్యంగా బిజెపి అధిష్టానం సీనియర్ నాయకులను గుర్తించి వారికి కొన్ని కీలకమైన పదవులు ఇవ్వడం ప్రారంభించింది. దానిలో భాగంగా బద్వేల్ వాసి అయిన కొలిశెట్టి రమణయ్య ను పార్టీ అధిష్టానం గుర్తించి కడప జిల్లా బిజెపి కార్యదర్శిగా ఎన్నిక చేసింది. ఈ సందర్భంగా కొలిశెట్టి రమణయ్య మాట్లాడుతూ నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో బిజెపి పార్టీ ఎదుగుదల కోసం పనిచేస్తూ వచ్చానని, జిల్లా కార్యదర్శిగా ప్రకటించడం వల్ల నా పైన మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏపీ స్టేట్ బిజెపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్ జీ, కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మనీయం: గుమ్మనూరు నారాయణ స్వామి




**గుంతకల్లు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** ఆజాద్ భారతదేశపు తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యాభివృద్ధి కోసం అందిం చిన సేవలు చిరస్మరణీయమ ని గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. ఆదివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా సర్కిల్లో ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి గుమ్మనూరు నారాయణస్వామి మరియు కూటమి నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులతో పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప విద్యావేత్తగా, మరియు భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించి విద్యా వ్యవస్థను ఉన్నంతగా తీర్చి దిద్దిన గొప్ప వ్యక్తిగా నిలిచారని, ఆయన అడుగు జాడల్లో మనమందరం పయ నిస్తూ విద్యార్థులను ప్రోత్స హించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు గుజిరి మహమ్మద్ ఖాజా, ఫజులు, రెహమాన్, ఆటో ఖాజా, టిడిపి నాయకులు వై.సుధాకర్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, ఎల్లప్ప, సతీష్, నందీశ్వర్, అంజి, హనుమంతు,ఓ. చంద్రయ్య, మధు, బిజెపి నాయకులు కొలిమి రామాంజ నేయులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గం వ్యాప్తంగా జనం మాట -- జగనన్న బాట రచ్చబండ కార్యక్రమం.

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ.రంగయ్య – ఉమా మహేశ్వర నాయుడు.**

**పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు అనుమతులు వెంటనే అమలు చేయాలి – తలారి రంగయ్య.**



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి).** నేడు బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా జూమ్ మీటింగ్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా డిజిటల్ రచ్చబండను నిర్వహిoచి,వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు రికార్డు సృష్టించారు.వైసీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనం మాట -- జగనన్న బాట రచ్చబండ కార్యక్రమం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సరికొత్త పుంతలు తొక్కింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ,నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య,సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు,రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి,నియోజకవర్గ పరిశీలకులు మహేంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీటీసీలు,సర్పంచులు మరియు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఇందులో భాగంగా సభా ముఖంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ,గ్రామంలోని ప్రజల సమస్యలు మౌలిక సదుపాయాల కల్పన,మరియు ప్రాంతీయ అభివృద్ధిపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.నేరుగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని,సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు.ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి,రాయలసీమకు శాశ్వతంగా సాగు,తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఆర్డిటీ సంస్థకు అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని,గ్రామీణాభివృద్ధిలో వారి సేవలు నిరంతరాయంగా కొనసాగాలని కోరారు.మరియు స్థానిక చెరువులు,కుంటలను నింపి,వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సమన్వయ కర్త మాజీ ఎంపీ.తలారి రంగయ్య,ఉమా మహేశ్వర నాయుడి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**అర్బన్ సీఐ రామ క్రిష్ణ – ఎస్సై చిరంజీవి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కడప జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బద్వేలు అర్బన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఎస్సై చిరంజీవి గార్లు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. పాత నేరస్థులు మరియు రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రౌడీ షీటర్ కదలికలను పోలీసులు నిరంతరం గమనిస్తున్నారని, 15 రోజులకు ఒకసారి వారి షీట్లను సమీక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు. నేరమార్గం వీడి సామాన్యుల వలె సత్ప్రవర్తనతో మెలగాలని, అలా కాని యెడల వారిపై పీడీ (గూణ) యాక్ట్ వంటి కఠిన నిబంధనల కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా రక్షణే లక్ష్యం : బద్వేల్ పట్టణంలో వీధి స్థాయి అల్లర్లు, వేధింపులు మరియు అసాంఘిక శక్తుల ఉనికిని ఏమాత్రం సహించబోమని, ప్రజల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమని అర్బన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కలసిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఢిల్లీ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను శాలువా,పూల బొకేతో సూర్యనారాయణ రెడ్డి ఘనంగా సన్మానించారు.

# పేద ప్రజలకు ఎల్లప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**– ఎమ్మెల్యే అమిలినేని.**

**భాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందించిన ఎమ్మెల్యే అమిలినేని.**

**కుటుంబ సభ్యులతో కలసి చెక్కులు అందుకున్న బాధితులు.**

**మరో పదేళ్ల పాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది – ఎమ్మెల్యే సురేంద్ర బాబు.**





**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి).** నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని టీడీపీ పార్టీ ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు,స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 29 మంది బాధితులకు దాదాపు 42 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది చాలా గొప్ప మనసున్న మనిషని ఎక్కడా కూడా పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో మేము ఇక్కడ నుంచి పంపే ప్రతి ఒక్క అప్లికేషన్ కూడా వెనక్కి పంపకుండా ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.అంతే కాకుండా లెటర్ అఫ్ క్రెడిట్ ద్వారా నేరుగా పూర్తి ఖర్చు ప్రభుత్వం భరించేలా ముందస్తుగా ఇస్తూ ప్రజలను ఆదుకుంటోందని అన్నారు..అందులో భాగంగానే ప్రతి నెలలో రెండు,మూడు సార్లు ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్నాం.కానీ వైసీపీ పార్టీ గత ఐదేళ్లలో ఒక్కరికి కూడ సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన దాఖాలు కూడా ఎక్కడా లేవు,వైసీపీ పార్టీ నాయకులు హిందూ ధర్మాన్ని,హిందువులను కించపరిచేందుకే వైవీ సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డిలను టీటీడీ చైర్మన్లుగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియమించారని.అదే విధంగా శాసనమండలిలో వెంకటేశ్వరుడి చిత్రపటాలను చెప్పులేసుకుని ప్రదర్శించడం వైసీపీ పార్టీకి అలవాటు అయిందని,అనంతరం రోడ్డు పక్కన పడవేయటం హిందువులను అవమానించడం ఒక పనిగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.మరియు ముఖ్యంగా మన టీడీపీ పార్టీ హయాంలో అర్హులైన ప్రతి రైతుకు నాణ్యమైన వ్యవసాయ పరికరాలను సబ్సిడీ ద్వారా అందించబోతున్నారని.కష్టపడే ప్రతిఒక్కరికీ టీడీపీ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్ర బాబు పేర్కొన్నారు.

# జ్ఞాన సమృద్ధితో ధనిక్ భారత్ నిర్మాణమే లక్ష్యం



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణంలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 8,9 మరియు 10వ తరగతి రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సృజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ధనిక్ భారత్ కెరీర్ కౌన్సెలింగ్ అండ్ మోటివేషనల్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణం లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత (ఐఏఎస్), డైరెక్టర్ అజయ్ బాబు విక్రమ్ విచ్చేసి విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణ లక్ష్యంతో విద్యను జాతీయ ప్రగతికి ప్రధాన శక్తిగా గుర్తిస్తూ ధనిక్ భారత్ విద్యాసంస్థలు కార్యకలాపాలను అధికారికంగా ప్రారంభించారు . ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడమే తమ సంస్థ ప్రధాన ధ్యేయంగా ప్రకటించింది.ధనిక్ భారత్ అంటే కేవలం ఆర్థిక సంపద కాదు. జ్ఞాన సమృద్ధి, సాంకేతిక నైపుణ్యం,విలువల ఆధారిత జీవనం, బలమైన సామాజిక వ్యవస్థలు మరియు బాధ్యతాయుత పౌరులుగా తయారినే నిజమైన లక్ష్యమని స్పష్టం చేశారు. తరగతి గదులను భవిష్యత్తు నాయకుల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. విలువల అథారిటీ విద్య, విద్యార్థి కేంద్రీక బోధన, సమగ్ర వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ విద్యా విప్లవంలో భాగస్తులై ధనిక్ భారత్ నిర్మాణ యాత్రలో కలిసి ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోధనిక్ భారత్ చైర్మన్లు కందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ సలీం, రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ తలారి రత్నం, సృజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ శ్రీనివాసులు రెడ్డి,రత్నం స్కూల్ , సృజన్ ఇంగ్లీష్ స్కూల్ మరియు ఫాతిమా స్కూల్ విద్యార్థి విద్యార్థినీలు తది తరులు పాల్గొన్నారు.

# సాయి భవ్య సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని.



**కంబదూరు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రంలోని తలారి ఎర్రిస్వామి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన సాయి భవ్య సూపర్ మార్కెట్ ను ఆదివారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.తొలుత కంబదూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు తలారి ఎర్రి స్వామి కుటుంబ సభ్యులు మరియు మండల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు,బిగ్ బాస్ సీజన్ 5 లోని శ్వేత వర్మ,లు సాయి భవ్య సూపర్ మార్కెట్.ను ఘనంగా ప్రారంభించారు.స్థానిక ప్రజలకు నాణ్యమైన సరుకులు ఒకే చోట సరసమైన ధరకే అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అనంతపురము జిల్లా కలెక్టర్ గౌరవనీయులు ఓ. ఆనంద్ సార్ ని కలిసిలిఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ.వెంకటేసు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** కలెక్టరేట్ మందర చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష డిమాండ్ల విన్నపాన్నీ సమర్పించి, అంబేద్కర్ భవన్ కు స్థల కేటాయింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ప్రభుత్వం స్వాధీనం, కొలతలు, ప్రభుత్వమే బోర్డులు పెట్టించడం, ఆక్రమణ దారులకు నోటీసులు ఇవ్వడం, ఆక్రమణ దారులపై క్రిమినల్ కేసులు ప్రభుత్వ మే పెట్టడం మరియు పిర్యాదు దారున్నీ బెదిరించే వారి పై చర్యలు, పిర్యాధుదారునికి రక్షణ మరియు డిమాండ్ల విన్నపాన్నీ రాష్ట ప్రభుత్వానికి చేరవేయుట తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించి కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్సీ, యస్టీ విజిలెన్స్ ఓ మానిటరింగ్ కమిటి రాష్ట కార్యదర్శి నెరమెట్ల ఎల్లన్న, యస్సీ, యస్టీ పోరమ్ రాష్ట కార్యదర్శి రామాంజినేయులు, బహుజన నాయకులు చార్లేష్ తదితరులు పాల్గోన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు..



**కంబదూరు ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండలంలోని జల్లిపల్లి గ్రామానికి చెందిన డీలర్ అక్కులప్ప, ఆహ్వానం మేరకు కుమార్తె జయలక్ష్మి, వెడ్స్ రాయల రవి, వివాహ వేడుకలకు హాజరైన కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కర్ణాటక, పెద్దపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వివాహ వేడుకలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న ,మాజీ ఉపసర్పంచ్ షఫీ, బిల్లే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే బెల్ట్ టెస్ట్ లో బెల్టులు సాధించిన విద్యార్థులు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 22,( ప్రజా జ్యోతి) :** బద్వేల్ సిద్దవటం రోడ్డు లో ఆదివారం స్వేచ్ఛ యోగ, కరాటే అకాడమీ నందు జరిగినటువంటి కరాటే బెల్ట్ టెస్ట్ లో 20 మంది విద్యార్థులు పాల్గొని వివిధ బెల్టులు సాధించారు. వీరిలో బ్లాక్ బెల్ట్ ఇద్దరు, బ్రౌన్ బెల్ట్ పదమూడు మంది, గ్రీన్ బెల్ట్ ముగ్గురు,ఎల్లో బెల్ట్ ఇద్దరు విద్యార్థులు సాధించారని కోచ్ యన్.దయాకర్ తెలిపారు. ఈ బెల్ట్ టెస్ట్ నందు ముఖ్య అతిథిగా యస్.కె.యల్ డాన్స్ అకాడమీ మాస్టర్ యన్.సందీప్ పాల్గొన్నారు. రెఫరీలుగా బి. జాహ్నవి, సిద్దయ్యలు వ్యవహరించారు.

# మరుట్ల మూడవ కాలనీ రాగులపాడు వారి కేశ కేశఖండన కార్యక్రమముకు హాజరైన యువ నేత ప్రణయ రెడ్డి



**ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** కూడేరు మండలం మరుట్ల మూడవ కాలనీ గ్రామానికి చెందిన రాగులపాడు విజయ్ కుమార్ రావులపాడు సాయి కుమారి వారి ముద్దుల కొడుకు గౌతమ్ నాయుడు కేశఖండన కార్యక్రమానికి హాజరైన యువనేత ప్రణయ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రావులపాడు రామలింగయ్య, చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు, నల్లబోతుల సత్య నారాయణ, బందుకు పెన్న ఓబులేష్, బాల మల్లికార్జున,బందుకు బాలకృష్ణ,నల్లబోతుల కృష్ణమూర్తి,నల్లబోతుల ఎర్రి స్వామి,మారా పెద్ద ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో కోడిపందాల స్థావరంపై ఎస్సై ఎస్ లక్ష్మికాంతం దాడి

--ఆరుగురు అరెస్ట్,2 కోడిపుంజులు, రూ.2550 నగదు స్వాధీనం

**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై ఆదివారం దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేసినట్టు ఎస్సై ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం తెలిపారు.ఈ సందర్భంగా 2 కోడిపుంజులని,రూ.2550 నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఎస్పి జి బిందుమాధవ్,పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు ఉత్తర్వుల మేరకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.వారి ఉత్తర్వులతో సీఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో రాబడిన సమాచారం మేరకు ధర్మవరం గ్రామ శివారున రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై తన సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు తెలిపారు.మండలంలో ఏ విధమైన చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సతి కోసం పతి ప్రేమ!

భార్య జ్ఞాపకార్థం గ్రంథాలయం ధ్యాన మందిరం నిర్మాణం

భార్య పేరుతో సేవ అమోఘం – సత్యసాయినాథ్ శర్మ



**ఫిబ్రవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సతీ కోసం పతి చేస్తున్న సేవ అమోఘమని రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. కమలాపురం పట్టణంలో యాభై సంవత్సరాలుగా ఆదర్శనీయ వైద్యుడుగా గుర్తింపు పొందిన డాక్టర్ మోహన్ రావు తన సతీమణి స్వర్గీయ సాయి మంజుల జ్ఞాపకార్థం తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన గ్రంథాలయం ధ్యాన మందిరం భవనాలను డాక్టర్ మోహన్ రావు ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ ఆది దంపతులవలె ఎంతో అన్యోన్యంగా ఉన్న మోహన్ రావు మంజుల దంపతులు కమలాపురం ప్రాంతంలో విశేష ప్రశంసలు పొందారన్నారు.అనూహ్యంగా మంజులా దేవి మోహన్ రావు గారికి భౌతికంగా దూరం కావడం విచారకరమయినప్పటికీ తన భార్య జ్ఞాపకాలు జీవించి ఉండాలనే సహృదయ భావనతో శాశ్వతంగా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ధ్యాన మందిరం గ్రంథాలయం నిర్మాణం చేపట్టి పూర్తి చేసి ఉపయోగం లోకి తేవడం భౌతికంగా తన భార్య ను మరలా బ్రతికించినట్లేనని ఆయన కొనియాడారు. కడప బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ మోహన్ రావు సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కడప పట్టణంలోని ప్రముఖ వైద్యుడు పల్లా భాస్కర్ మాట్లాడుతూ మోహన్ రావు భార్య పరమపదించినప్పటికీ ఆమెపై ప్రేమతో శాశ్వతంగా జీవించేలా చేసిన మోహన్ రావు గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నెమలి అప్పాజీ వెంకటరమణరావు, బ్రాహ్మణ సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు బాలాజీ కడప పట్టణంలోని కంటి వైద్యుడు శ్రీధర్ రెడ్డి,ధ్యాన సత్సంగ ప్రముఖులు సుబ్బరాయుడు వెంకటసుబ్బన్న పలువురు పాల్గొని ప్రసంగించారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ పెద్దమ్మ తల్లి దేవర

ఆధ్యాత్మిక వాతావరణం లో జమ్మలమడుగు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

తలపై కళశాలతో మహిళల భారీ ర్యాలీ





**ఫిబ్రవరి 22 జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి న్యూస్)** జమ్మలమడుగు లో 17 ఏళ్ల తర్వాత శ్రీ పెద్దమ్మ తల్లి దేవర అంగరంగ వైభవంగా ఆదివారం నాడు మొదలైంది. మొదటగా ఉదయం 7:30 గంటలకి ముద్దనూరు రోడ్డు లోని సాయిబాబా దేవాలయం దగ్గర వెలసిన శ్రీ రాజ రాజేశ్వరి దేవాలయం నుండి 1200 కలశాలతో మహిళలు బయలుదేరి పాత బస్టాండ్, గంగమ్మ దేవాలయం, మెయిన్ బజార్, కన్యకా పరమేశ్వరి, అంబ భవాని దేవాలయం, మీదుగా వెళ్లి శ్రీ పెద్దమ్మను చేరుకొని పవిత్ర జలాలచే నింపిన కలశాల నీటితో అమ్మవారికి అభిషేకం చేశారు. శ్రీ పెద్దమ్మ తల్లి దేవరకు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి లు పాల్గొని వారు మాట్లాడుతూ జమ్మలమడుగు దేవర అంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఆ అమ్మవారు దీవెనలు రైతులు, ప్రజలపై ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని వారు కోరుకున్నారు.జమ్మల మడుగు చుట్టుపక్కల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. తదుపరి సాయంత్రం 4 గంటలకు కంబాలదిన్నె నుండి బండారు ను తీసుకుని వచ్చారు. బండారు దగ్గరికి ఒక పొట్టేలు, దున్నపోతుతో అక్కడికి చేరుకున్నారు.పెన్నా నదిలో విడిది చేసి, అక్కడ తెచ్చిన బండారు దగ్గర పూజలు నిర్వహించి, అసాది వారి పెద్దమ్మ కథను భక్తులకు చెప్పారు. తర్వాత తప్పెట్లతో, నృత్యాలతో పురవిధుల గుండా ధనలక్ష్మి థియేటర్, మెయిన్ బజార్, కన్యకా పరమేశ్వరి దేవాలయం, అంబా భవాని దేవాలయం మీదుగా మారెమ్మ చెట్టు వద్దకు చేరుకొని మారెమ్మ చెట్టుకు బండారును కట్టారు. సదా అనంతరం శ్రీ పెద్దమ్మతల్లి దేవర కమిటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల నుండి దేవరకు కష్టపడుతున్నామని ఆయన తెలిపారు. దాదాపు 17 సంవత్సరాల తర్వాత మళ్లీ జమ్మలమడుగులో దేవర జరగడం చాలా సంతోషంగా ఉందని, ఆ అమ్మవారు జమ్మలమడుగు ప్రజలను చల్లగా దీవించాలని ఆయన కోరారు. అలాగే ఈ దేవరకు సహకరించిన పోలీస్ సిబ్బందికి, విద్యుత్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, గురించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని ఆయన తెలిపారు.ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలతో, భక్తులతో జమ్మలమడుగు మార్కెట్ రోడ్డు కిటకిటలాడింది. మొదటి రోజు దేవరలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీస్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని మొదటి రోజు దేవరను ప్రశాంతంగా ముగించారు.

# తగ్గనున్న వంటనూనెల ధరలు!



**న్యూఢిల్లీ :** వంటనూనెల ధరలు మరింత తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. క్రూడ్ వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం మే 31 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర సర్కార్ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ప్రస్తుతం క్రూడ్ పామాయిల్, క్రూడ్ సోయా ఆయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్‌పై 20 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నారు. దేశీయంగా వినియోగిస్తున్న వంటనూనెల్లో 70 శాతం దిగుమతులపై ఆధారపడుతున్నది. ప్రస్తుతం ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ దేశాల నుంచి అధికంగా పామాయిల్‌ను భారత్ దిగుమతి చేసుకుంటున్నది. అలాగే సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నది. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో వంటనూనెల ధరలు మరింత తగ్గనున్నాయని, అలాగే డిమాండ్ కూడా మరింత పెరిగే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి. ఈ మూడు చమురులపై మొత్తం దిగుమతి సుంకం 27.5 శాతం నుంచి 16.5 శాతానికి దిగిరానున్నది. సెప్టెంబర్ 2024లో క్రూడ్, రిఫైన్ వంటనూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20 శాతానికి పెంచిన విషయం తెలిసిందే.

# ఫోక్స్‌వ్యాగన్ మరో కారు



హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఫోక్స్‌వ్యాగన్ మరో లగ్జరీ కారును దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా సంస్థ 'టేరాన్ ఆర్ లైన్' మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ప్రారంభ ధర రూ.46.99 లక్షలుగా నిర్ణయించింది. ఏడుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ మాడల్ 2.0 లీటర్ల 4-సిలిండర్ టర్బో పెట్రోల్ ఈవీఓ4 ఇంజిన్‌తో రూపొందించింది. కేవలం 7.3 సెకండ్లలో 100 కిలోమీటర్లు ప్రయాణించనున్న ఈ కారు గంటకు 200 కిలోమీటర్లకు పైగా దూసుకుపోనున్నది. పానోరమిక్ సన్‌రూఫ్, రియర్ సన్ షేడ్స్, 15 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, ఫుల్-డిజిటల్ కాక్‌పిట్, 9 ఎయిర్‌బ్యాగ్‌లు, 14 అటానమస్ ఫీచర్లతో రూపొందించింది.

# హనుమంతుడి జన్మస్థలంలో గ్రాండ్‌గా మొదలైన 'జై హనుమాన్' రిషబ్ శెట్టితో భారీ సీక్వెల్!



విజయనగర సామ్రాజ్య పుణ్యక్షేత్రం, హనుమంతుడి జన్మస్థలంగా భావించే హంపిలోని అంజనాద్రి బెట్ట సాక్షిగా 'జై హనుమాన్' చిత్రానికి ఆదివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఈ భారీ సీక్వెల్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గత ఏడాది కాలంగా రణవీర్ సింగ్ ప్రాజెక్ట్ వంటి ఇతర పరిణామాల వల్ల ఈ సినిమా ఆలస్యమైనప్పటికీ, నేటి పూజా కార్యక్రమాలతో పనులు అధికారికంగా ఊపందుకున్నాయి. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్రలో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి నటిస్తుండగా, రానా దగ్గుబాటి ఒక కీలక పాత్రలో మెరవనున్నారు. మొదటి భాగం హీరో తేజ సజ్జా కూడా ఈ సినిమాలో భాగం కావడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ 2026 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ప్రారంభం కానుంది. మొదటి భాగం కంటే విజువల్స్ పరంగా అద్భుతంగా ఉండేలా 'అంజనాద్రి 2.0' పేరుతో సరికొత్త ప్రపంచాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ సిద్ధం చేస్తున్నారు. భక్తి, యాక్షన్ కలగలిపి ఈ చిత్రాన్ని అద్భుత దృశ్యకావ్యంగా మలిచేందుకు చిత్ర యూనిట్ సన్నద్ధమవుతోంది.



# ఈ అవార్డ్ వారికే అంకితమిస్తున్నా: అల్లు అర్జున్

పుష్ప-2 మూవీకి ఉత్తమ నటుడిగా ఫిల్మ్ ఫేర్ అవార్డ్ రావడంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించారు. ఇంత అద్భుతమైన గౌరవం ఇచ్చినందుకు ఫిల్మ్‌ఫేర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ప్రేమించే దేశంలో అవార్డ్ స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలకు తానెప్పుడు విధేయుడినని ట్వీట్ చేశారు. ఈ అవార్డ్‌ను హద్దుల్లేని నా అభిమానుల ప్రేమకు అంకితం చేస్తున్నట్లు బన్నీ ప్రకటించారు. కాగా..కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో ఐకాన్‌స్టార్ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. 2024లో విడుదలైన పుష్ప-2 చిత్రానికి ఈ ఘనత సొంతం చేసుకున్నారు. ఈ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, బెస్ట్ మ్యూజిల్ ఆల్బమ్‌కు దేవీశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో రామకృష్ణ అండ్ మోనిక అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా 2024లో ఉత్తమ చిత్రంగా పుష్ప-2 నిలిచింది. ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీలో అత్యధికంగా ఐదు విభాగాల్లో ఫిల్మ్ ఫేర్ అవార్డులు కొల్లగొట్టింది.



# సోషల్ మీడియా ట్రోలింగ్.. సామ్ రియాక్షన్ ఇదే!

దర్శకుడు రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకున్నాక సమంత ముఖం వెలిగిపోతోంది. ఒకప్పుడు విచారంగా కనిపించే తన ముఖం ఇప్పుడు వెయ్యి ఓట్ల బల్బులా ప్రకాశిస్తోంది. ప్రస్తుతం సంతోషకర జీవితం గడుపుతున్న సామ్ మా ఇంటి బంగారం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పెళ్లి తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం! ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

**ఏదీ నన్ను కదిలించలేదు**

ఇదిలా ఉంటే తాజాగా తను సోషల్ మీడియాలో అభిమానులతో చిట్‌చాట్ చేసింది. ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చింది. సోషల్ మీడియాలో వచ్చే ప్రశంసలు, విమర్శలపై మీరు ఎలా స్పందిస్తారు? అని ఓ వ్యక్తి అడిగారు. అందుకు సమంత స్పందిస్తూ.. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నన్ను ఎఫెక్ట్ చేయవు. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను.

**దానర్థం అదే..**

అలా నా స్పేస్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకుంటాను. మిమ్మల్ని బ్లాక్ చేశానంటే నేను బాధపడ్డానని కాదు. మీలాంటివారికి నాదగ్గర చోటు లేదని అర్థం అని రిప్లై ఇచ్చింది. మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటని అడగ్గా.. కిందపడి మరీ నవ్వుతానంది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. ధ్యానం చేస్తానని బదులిచ్చింది.

**సినిమా**

మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. ఇందులో సమంత పెళ్లయిన అమ్మాయిగా కనిపించనుంది. అలాగే ఆపద వచ్చినప్పుడు కత్తి పట్టేందుకు కూడా వెనుకాడని శివంగిగానూ అలరించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహించింది.



# నిరాశపర్చిన రాజాసాబ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ప్రభాస్ మరో ఛాన్స్.. !

గ్లోబర్ స్టార్ యాక్టర్ ప్రభాస్ రీసెంట్‌గా రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. టాలీవుడ్ టాప్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోసారి ఇదే బ్యానర్‌లో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఫెయిల్యూర్ తర్వాత ప్రభాస్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌ను కలిసి మరో సినిమా చేస్తానని హామీనిచ్చాడట. బాక్సాఫీస్ ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్ తీసుకున్న ఈ నిర్ణయం మరోసారి తన గొప్ప మనసును చాటుతోంది. ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీయూనియన్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. మరి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో..? ప్రభాస్ స్టార్‌డమ్‌కు తగ్గకుండా ఎలివేట్ చేసేలా ఈ కొత్త ప్రాజెక్టు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎప్పుడెప్పుడు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ప్రభాస్ ఖాతాలో ప్రస్తుతం సలార్ 2తోపాటు ఫౌజీ, స్పిరిట్ సినిమాలున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,